నవతెలంగాణ
మహబూబ్‌నగర్
బుధవారం | సెప్టెంబర్ 13, 2023 | www.navatelangana.com
1

బీటీ రోడ్డుకు జీవో కాపీ మంత్రి అందజేత



నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని గుండాల్ స్టేజి నుండి కొమిరెడ్డి పల్లె వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టడకు 10 కోట్ల జీవో కాపీ రాష్ట్ర ఎక్సైజ్ క్రీడా శాఖ మంత్రివర్యులు డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ ఎంపీపీ బాలరాజ్ నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల ముఖ్య నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ 10 కోట్లు బీటు రోడ్డు నిర్మాణానికి కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి



జడ్చర్ల : మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ అసోయెసన్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జడ్చర్ల మున్సిపల్ కార్మికులు సిగ్నల్ గడ్డ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడినుంచి ర్యాలీగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్దకు వెళ్లి,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సి లక్ష్మారెడ్డి క్యాంప్ ఆఫీస్ వద్ద క్యాంపు ఆఫీసు ముందు వద్ద ధర్నా చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఇంచార్జికి మెమొరండం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ,కోశాధికారి, కృష్ణ విజయకుమార్,కార్మికులు, ఎస్ నరసిం హులు, అంజమ్మ, యాదమ్మ ఇందిరా,అరుణ్ కుమార్, దేపల్లి రాజు, శివ, బాలస్వామి, నరేష్, కార్మికులు పాల్గొన్నారు.

కారగారాలు...
సజీవ సాక్ష్యాలు

- రాక్షస పాలనలో ఖైదీల కోసం ప్రత్యేక గదులు
- లింగాల, మన్ననూరు,అప్పంపల్లిల ప్రత్యేకం
- అండమాన్‌ను తలపిస్తున్న జైల్‌కానాలు

అండమాన్, నికోబార్ దీవులలో ఉండేవిదంగా నైజం కాలం నాటి జైల్‌కానాలు తలపిస్తున్నాయి.వారి రాక్షస క్రీడలకు ఇవి సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నాయి. ఎదురుతిరిగినా.. ప్రశ్నించినా... జైలులో పెట్టి చిత్రహింసలకు గురిచేసే వారని తెలుస్తోంది. ముఖ్యంగా అటవీ ప్రాంతమైన మన్ననూరు, లింగాలతో పాటు అప్పంపూర్‌లో సైతం జైల్‌కానాలు ఉండేవి. ఇప్పటికీ వాటి ఆనవాళ్లు మనకు కనిపిస్తాయి. గాలి, వెలుతు లేకుండా బయటి సమాజానికి ఎటువంటి సంబందం లేకుండా వీరిని ఖైదీలను నిర్బందిస్తారు. తెలంగాణ సంబరాల సందర్బంగా నవతెలంగాణ ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నైజాం కాలంలో అప్పటి పాలనకు అద్దంపటే జైలు కానాలు నేటికీ దర్శన మిస్తాయి. ముఖ్యంగా నల్లమల అటవీ ప్రాంతంలోని మన్ననూరులో నైజాం కాలంలో ఏర్పాటు చేశారు. జిల్లాలో ఎక్కడ అల్లర్లు జరిగినా దట్టమైన అటవీ ప్రాంతమయిన ఈ జైల్‌కానాలో వేస్తారు. ఇందులో ఉన్నట్లు ఎవరికీ ఎటువంటి సమాచారం ఉండదు. ఇక్కడ సెల్‌పోన్, రవాణా సౌకర్యం ఉండేది కాదు. ఇక్కడ నిర్బందిస్తే...ఎవరికీ తెలియదు. అప్పట్లో రాజాకర్ల వ్యవస్థకు ఎదురుతిరిగిన వారిపై నిర్బందాలు పెట్టి జైలుకు పంపే వారు. ఇక సీసీ కుంట మండలం కౌకుంట్ల గ్రామం లోనూ ఓ జైలు ఉంది. నైజాం పాలనకు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో అనేక ఉద్యమాలు చేసేవారు. ఉద్యమంలో పనిచేసిన వారిని గుర్తించి ఇదే జైలులో వేసేవారు. అప్పట్లలో అప్పంపల్లి, కౌకుంట్ల, వడ్డెమాన్ దాసర్లపల్లి తదితర ప్రాంతాలలో అనేక పోరాటాలు చేసేవారు. ఒక వైపు దేశ స్వతంత్ర్యం కోసం మరో వైపు స్వతంత్ర్య తెలంగాణ కోసం చేసే పోరాటాలు చేసిన వారిని కటకటాలలో వేసేవారు. నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండల కేంద్రంలోనూ.. ఓ జైలు ఉంది. ఇక్కడ దొంగతనాలు చేసిన వారితో పాటు ఉద్యమాలు చేసిన వారిని జైలులో పెట్టే వారు. ఉద్యమ కారుల కోసం ఏర్పాటు చేసిన జైలుకానాలు నేటికి మనకు దర్శనమిస్తాయి. ఈ కానాలు చూస్తే... మనకు నైజాం పాలన ఎంతటి వికృతంగా సాగిందో మనకు అవగతం అవుతుంది.





ఉద్యమాలకు అనచదానికే పెద్దపీట

పోలీసు స్టేషన్ల సంఖ్య పెరుగుతుందంటే పాలనలో పారదర్శకంగా జరగడం లేదనేది వాస్తవం. పాలకులపై ప్రజలకు నమ్మకం కోల్పోయిందంటే అందోళనలు మొదలవుతాయి. దాంతోనే ఉద్యమాలు ఉద్భవిస్తాయి. అందుకే పోలీసు స్టేషన్ల సంఖ్య పెంచడంతో పాటు సిబ్బందిని రెట్టింపు చేస్తారు.నైజాం కాలం నుంచి నేటి వరకు పోలీసుల చేత ఉద్యమాలను అనిచివేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికైన పాలకులు నిర్బందాన్ని పెట్టకుండా ప్రజాసామ్యబద్దంగా వ్యవహరిస్తే..ఈ పోలీసులు రక్షణ వ్యవస్థ అవసరము లేదు. తెలంగాణ సాయుధపోరాటం మొదలుకొని తెలంగాణ ఉద్యమం తధిత ఏ ఉద్యమాలైనా పాలకుల పద్ధతి మార్చుకోక పోవడం వల్లనే పోరాటాలు పుట్టుకవస్తాయని పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ అవార్డుకు మహమ్మదాబాద్ గ్రామం ఎంపిక



నవతెలంగాణ- మహమ్మదాబాద్

మహబూబ్‌నగర్ జిల్లాలో 5 వేలపైగా ఉన్న జనాభా కలిగిన గ్రామాల నుండి మహమ్మదాబాద్ గ్రామ పంచాయతీ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2023 అవార్డుకు ఎంపికైంది. మంగళవారం జిల్లా కలెక్టర్ రవి నాయక్ చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ పార్వతమ్మకు,పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి కి ప్రశంస పత్రం అందజేశారు.అనంతరం వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య పాల్గొన్నారు.

17న రక్తదాన శిబిరం



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మిలాద్ ఉన్ నబీ వేడుకలను పురస్కరించుకొని ఈ నెల 17వ తేదీన హైదరాబాద్ ఫలక్ నూమా లోని ప్రిసిడెన్సి డిగ్రీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు మౌలానా ఆబిద్ హుస్సేన్, బజ్మె కాజ్మియ ఖాద్రీయ జిల్లా అధ్యక్షుడు జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. రక్తదాన శిబిరం పోస్టర్లను మంగళవారం జిల్లా కేంద్రం షాసాబ్ గుట్టలోగల మర్దాన్ అలీషా దర్గా ఆవరణలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సయ్యద్ అఫ్రోజ్ షాఖాద్రీ, జఫర్ ఖాద్రీ, వాసిప్ షాఖాద్రీ తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం చాలా మందికి అత్యవసర సమయాల్లో రక్తం దొరకక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మనం ఇచ్చే రక్తదానం వల్ల ఒకరి ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. మెగా రక్తదాన శిబిరంలో కులమతాలకతీతంగా ప్రజలు పాల్గొనాలని వారు కోరారు. శిబిరంలో పాల్గొనడానికి వెళ్లే జిల్లా వాసుల కోసం 17న ఉదయం 10 గంటలకు స్థానిక అబ్దుల్ ఖాదర్ దర్గా ఆవరణ నుంచి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆసక్తిగల వారు శిబిరంలో పాల్గొనాలని, మిగతా వివరాల కోసం 9849901171 నంబర్ ను సంప్ర దించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఖాజా మైనద్దీన్ ఖాద్రీ, ఇలియాజ్ ముజాహిద్, మీర్ షోయబ్అలీ, మహ్మద్ మొయిజ్ ఖాద్రీ, అలీం, ఎండి.ఖాజా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

గండీడ్ : విద్యార్థులు క్రీడల్లో రాణించాలని, పాఠశాల దశ నుంచే విద్యార్థులు చదువుతోపాటు, క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెన్నచెడ్ మోడల్ స్కూల్ లో మంగళవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలను జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.బాలుర విభాగంలో ప్రథమ బహుమతి గండీడ్ హై స్కూల్ విద్యా ర్థులు, రన్నర్స్ గా వెన్నచెడ్ మోడల్ స్కూల్ విద్యార్థులు నిలిచారు. బాలికల విభాగంలో ప్రథమ స్థానం చిన్నవార్వాల్ హై స్కూల్ విద్యార్థిని, రన్నర్స్ గామోడల్ హైస్కూల్ విద్యార్థిని నిలిచారు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థు లకు మెమోటోలను అందించారు. కార్యక్రమంలో వైస్ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,సర్పంచ్ పుల్లారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ కొండల్‌రావు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన

హన్వాడ : మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ హన్వాడ బ్రాంచ్ నందు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎం.వి రూరల్ ఫోక్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ కర్నూల్ వారిచే బ్యాంకు పథకాల గురించి క్రాప్ లోన్ పొదుపు లోన్ హౌసింగ్ లోన్ ముఖ్యంగా సామాజిక భద్రత ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన అటల్ పెన్షన్ యోజన నగదురైత లావాదేవీలు సైబర్ మోసాల పట్ల ప్రజలకు మాటల ద్వారా పాటల ద్వారా అర్థమైన రీతిలో తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ డి రామారావు క్యాషియర్ రమ్యశ్రీ కళాజాత మెజీషియన్ రాఘవేందర్ డప్పు రాజేష్ పాల్గొన్నారు.

పండుగలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు : ఎస్పీ



మహబూబ్ నగర్ : జిల్లాలో వినాయక చవితి, మిలాద్-ఉన్-బి పండుగల దృష్టిలో పెట్టుకొని పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ కే నరసింహ పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పోలీస్ అధికారులకు జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ మాతపెద్దలు, యువతతో ప్రతి పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్ లో ముందుగానే పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. సోషల్ మీడియా లో రూమర్లు పోస్ట్ చేసే వారిపై నిఘా ఉంచామన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా అనవసరమైన గొడవలు సృష్టిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ మహేష్, రమణ రెడ్డి, .బి ఇనెస్పెక్టర్ రాజేశ్వర్ గౌడ్, ఎస్పీ సీసీ రామ్ రెడ్డి పాల్గొన్నారు.

రంగస్థలం నటుడు నారాయణ కు ప్రత్యేక పురస్కారం

నవతెలంగాణ-హన్వాడ

ప్రముఖ రంగస్థలం నటుడు వి నారాయణ కు ప్రత్యేక జ్యూరీ పురస్కారం దక్కింది. కీర్తిశేషులు గుమ్మడి బై రాజు కళా పీఠం శ్రీదేవి కళానాట్యమండలి, సాయి హృదయ నాట్యమండలి విజయవాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ పట్టణంలోని శ్రీ కౌతు పూర్ణానంద కళావేదిక యందు రాష్ట్రస్థాయి సత్య హరిచంద్ర నాటక పద్య నాటక పద్య గానం పోటీలను ఈ నెల 9 నుండి 11 వరకు నిర్వహించిన పోటీల్లో వి నారాయణ పాల్గొన్నారు ఈ నాటక పోటీల్లో 165 మంది రంగస్థలం కళాకారులు పాల్గొన్నారు. మహబూబ్నగర్ జిల్లా నుండి ఈ పోటీలో సీనియర్ రంగస్థలం నటుడు వి నారాయణ పాల్గొన్నారు.అందులో వి నారాయణ గారికి ప్రత్యేక స్పెషల్ జ్యూరీ పురస్కారం ప్రశంసా పత్రం మెమెంటోతో సత్కరించారు. తెలంగాణ ప్రాంతానికి గర్వకారణమని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కార్యకర్తలు అభిమానులు కళాకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రంగస్థలం నటులు వి సత్యచారి, చిన్నయ్య ,చారి వడ్ల, శ్రీహరి చారి దత్తు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



పేదింటి ఆడబిడ్డ పెళ్లి కానుక కళ్యాణ లక్ష్మి

- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్ల పెళ్లి కానుక కళ్యాణ లక్ష్మి అని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం శిల్పారామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. తల్లిదండ్రులు అప్పు చేయాల్సి వచ్చేదని... ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరోగ్యం బాగా లేకుంటే ఆస్తులు అమ్ముకొని హాస్పిటల్ లో చూయించుకునే పరిస్థితి ఉండేదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వమే పేద ప్రజల కష్టాలను గమనించి పేదింటి ఆడపిల్లలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని మంత్రి తెలిపారు. ఆడబిడ్డ పెళ్లికానుకగా రూ. 1,00,116 అందించడం దేశంలో ఎక్కడా లేదన్నారు. నియోజకవర్గ పరిధిలోని 346 మంది లబ్ధిదారులకు సుమారు రూ.3.50 విలువ చేసే కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందించారు. నిరుపేదలకు ఆసరా పెన్షన్లు, వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ఓసిలు ఇస్తున్నామన్నారు. అన్ని కులాలు, వర్గాలు, రైతులతో మొదలుకొని అన్ని కులాలు, వర్గాల వారు సంతోషంగా ఉండాలన్నదే తమ ధ్యేయమన్నారు. లబ్ధిదారులు కల్యాణ లక్ష్మి చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు, జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు శాంతయ్య యాదవ్, మున్సిపల్ చైర్మన్ కెసి నర్సింహులు, ముడా అధ్యక్షులు గంజి వెంకన్న, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గిరిధర్ రెడ్డి, అర్బన్ తహసిల్దార్ నాగార్జున, డిప్యూటీ తహసిల్దార్ రాజగోపాల్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

26 వేల మంది దళితులకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కావలి పరశురాం, ఎంకురుమయ్య



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో ఉచిత విద్యుత్ వినియోగానికి అర్హులైన 26 వేల దళితులందరికీ ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు డిమాండ్ చేశారు. మంగళవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ సమావేశం సీఐటీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కావలిపరశురామ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉచిత విద్యుత్ వినియోగానికి అర్హులైన దళితులు 26 వేల కుటుంబాలు ఉన్నాయన్నారు. వీరందరికీ జీ ఓ 342 ప్రకారం 101 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికారులు బలవంతంగా దళితుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు ప్రభుత్వం నుంచి డబ్బులు తీసుకుంటున్నారని తెలిపారు. అటు ప్రభుత్వాన్ని ఇటు దళితులను విద్యుత్ అధికారులు మోసం మోసం చేస్తున్నారన్నారు . ఉచిత కరెంటుకు అర్హులైన 26 వేల మందికి ఉచితంగా కరెంటు ఇవ్వాలని లేనియెడల ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కావలి పరశురాం, ఎం కురుమయ్య మాట్లాడుతూ ఉచిత కరెంటును 101 యూనిట్ల నుంచి 300 యూనిట్ల వరకు పెంచాలన్నారు.జిల్లాలో మీటర్లు లేని వారికి ఉచితంగా మీటర్లు ఇవ్వాలని కోరారు. ఈనెల 14 నుంచి 22 వరకు జిల్లా వ్యాప్తంగా దళితవాడల్లో సర్వే చేయాలన్నారు.వచ్చిన సమస్యలపై దళితు లందరిని సమీకరించి ఈనెల 23 , 25 తేదీలలో మండల కరెంటు ఆఫీస్‌ల ముందు ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అప్పటికి అధికారులు స్పందించకపోతే జిల్లా విద్యుత్ ఎస్ఈ ఆఫీసు ముందు ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లెల మాణిక్యం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు , సత్యం కమిటీ సభ్యులు వేణు , జంగయ్య , కురుమూర్తి పాల్గొన్నారు.

అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి



నవతెలంగాణ- జడ్చర్ల

అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలనీ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె రెండో రోజు స్థానిక జడ్చర్ల ఎంపీడీవో కార్యాలయం ముందు కొనసాగింది. ఈ కార్యక్రమంలో, జగన్ అంగన్వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి, ప్రభావతి, సరోజ, రాజ్యలక్ష్మి, హైమావతి ,సుధారాణి, మహేశ్వరి, లక్ష్మమ్మ జాంలీ, కలమ్మ తదితరులు పాల్గొన్నారు

మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్రంలో అంగన్ వాడి టీచర్స్, హెల్పర్స్ గత రెండు రోజులుగా చేపట్టిన సమ్మెకు ఐఎన్టియుసి జిల్లా కమిటీ సంపూర్ణమైన మద్దతు తెలుపుతుందని జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ అంగన్ వాడి టీచర్లను పర్మినెంట్ చేయాలని, కనిస వేతనాలు రూ.26000 ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు పది లక్షలు, హెల్పర్లకు ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం సమ్మెను విచిన్నం చేయడానికి సమ్మె విద్రోహ శక్తిగా అంగన్వాడీలను చీలుస్తూ ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. అంగన్ వాడి టీచర్లు, హెల్పర్ల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఐఎన్టీయూసీ అండగా ఉంటుందని రాములు యాదవ్ తెలిపారు.



పెద్దాయపల్లికి మరో అరుదైన ప్రాధాన్యం



నవతెలంగాణ -బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని పెద్దయపల్లి గ్రామానికి జాతీయ రహదారిపై ఉండటంతో ప్రతి అధికారులు తనిఖీలు నిర్వహించారు. మంగళవారం గ్రామ సర్పంచ్ ఇప్పనూరు శంకర్ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2023లో భాగంగా,ఉత్తమ ప్రతిభ చూపించిన పెద్దాయపల్లి గ్రామానికి అవార్డు వచ్చిందన్నారు. మహబూబ్ నగర్ జిల్లా నుంచి 448 గ్రామాలు ఉండగా, కేవలం 11 గ్రామ పంచాయతిలు ఈ అవార్డు అన్ని రంగాలలో విశేష కృషి చేసిన సందర్భంగా ఎంపిక చేయడం జరిగింది. ఈ అరుదైన గౌరవం బాలానగర్ మండలంలో, పెద్దాయపల్లికి రావడం విశేషం. మంగళవారం ఉదయం 11:00 గంటలకు, జిల్లా కలెక్టర్ రవి నాయక్ తన ఛాంబర్‌లో, శంకర్ పెద్దాయపల్లి గారికి, శ్యాలువ, ప్రశంస పత్రం అందజేశారు. రాజాపూర్ మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామానికి కూడా ఈ అరుదైన గౌరవం వచ్చినట్లు గ్రామ సర్పంచ్ తరఫున ఉపసర్పంచ్ తీసుకున్నట్లు తెలిసింది.

అంగన్వాడి సెంటర్లో భోజనాలు ఏర్పాటు



బాలానగర్ : తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని గత రెండు రోజులుగా బాలానగర్ బస్టాండ్ కూడలి వద్ద జాతీయ రహదారిపై ధర్నా మంగళవారం నిర్వ హించారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడం కకుండా అంగన్వాడి సెంటర్లకు తలాలు ఎలా వేస్తారని మండల శాఖ అధికారులు తాళాలను పగలగొట్టారు. అంగన్వాడి సెంటర్ తాళాలను పగలగొట్టిన అధికారులు. బాలింతలకు పసిపిల్లలకు గుడ్లు పాలు విద్యాబోధనలు చెప్పాల్సింది పోయి తాళాలు వేసుకొని ధర్నాకు వెళ్లారని, మంగళవారం జిల్లా అధికారి సీతవో జ్యోతి స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో పలు శాఖల అధికారులు బాలానగర్ మండల పరిధిలోని ఆరు సెంట్రల్ తాలాలను పగలగొట్టి విద్యార్థిని, విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు.

తెలంగాణలో కేసీఆర్ ను గద్దె దించి తీరుతాం : మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్



మహబూబ్ నగర్ : కేసీఆర్ మాయ మర్మాల పాలనలో అన్ని వర్గాలు ఆర్థికంగా చితికిపోయారని, తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి తీరుతామని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మోటార్ లైన్ ప్రాంతంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజలందరూ తిరగబడి తరిమికొట్టాలని కార్యక్రమం కరపత్రాలు పంచుతూ, పోస్టర్లు అతికిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్ల నిధులు నియామకాల కోసం సుదీర్ఘకాలం పాటు సాగిన తెలంగాణ ఉద్యమం ద్వారా ముఖ్యమంత్రి అయిన 9 సంవత్సరాల కాలంలో ప్రజలను అభివృద్ధి చేయడానికి ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేదని ఆరోపించారు. కుల గణాంకాలు నిర్వహించి దళిత బంధు బీసీ బంధు మైనార్టీ బంధు కులాలను వేరు చేస్తూ వారికి కొన్ని పథకాలు అందిస్తున్నట్లు బోగసు పాలన చేస్తున్నారని వారు ఆరోపించారు. పథకాల పేరుతో ప్రజల నుండి సబ్సిడీలు ఎత్తేసి ప్రజలను ఆర్థికంగా దోసుకుంటున్నారని ఆరోపించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం తర్వాత శంకుస్థాపన చేసిన కాలేశ్వరం ప్రాజెక్టు ఎందుకు వేగంగా పూర్తి చేశారని వారు ప్రశ్నించారు. ఐదు సంవత్సరాలు గడిచిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 50 శాతం కూడా దాటలేదన్నారు. ప్రాజెక్టు పనులే పూర్తి కాకుండా ఈనెల 16వ తేదీన ఎలా ప్రాజెక్టును ప్రారంభిస్తారు ఈ ప్రజలకు చెప్పి చేయాలని వారు ప్రశ్నించారు. ఈ జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు ముందు ప్రజలకు క్షమాపణ చెప్పాలని తప్పుడు ప్రచారని ఆపాలని మోసం చేసే విధానాలకు స్వస్తి పలకాలని వారు డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి ప్రజల ఆకాంక్షలను కోరికలను నెరవేరుస్తుందని భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్ ,మహిళా విభాగం అధ్యక్షులు వసంత, మాజీ మున్సిపల్ చైర్మన్ రాధా అమర్, మీడియా సెల్ కన్వీనర్ సిజెవి బెనర్ ,పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ కాద్రి, మాజీ అధ్యక్షురాలు అనిత సాయిబాబా, రాముల యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలలో ప్రతిభను కనపర్చి లక్ష్యాన్ని చేరాలి

మదనాపురం : బాలబాలికలు క్రీడలలో అత్యుత్తమ ప్రతిభను కనపర్చి లక్ష్యాన్ని చేరుకోవాలని వనపర్తి జిల్లా యువజన,క్రీడా శాఖ అధికారి సుదీర్ కుమార్ రెడ్డి,ఎస్జీఎఫ్ కార్యదర్శి సురేందర్ రెడ్డి తెలిపారు.మదనాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ఎస్జీఎఫ్ అధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఎంపిపి జన్ను పద్మావతమ్మ ప్రారంభించారు.ఇందులో జిల్లా నుండి అన్ని మండలాల పాఠశాలల విద్యార్థులు 170 మంది,విద్యార్థినీలు 170 మంది కబడ్డీలో చురుకుగా ప్రదర్శించారు. వనపర్తి ,పెద్ద మందడి మండలాల నుండి బాలురు,శ్రీరంగాపురం,గోపాల్ పేట మండలాల నుండి బాలికలు మొదటి,రెండవ విజేతలుగా నిలిచారు.వారికి సుదీర్ కుమార్ రెడ్డి, సురేందర్ రెడ్డి బహుమతులను అందజేసి అభినందించారు.కార్యక్రమంలో ఎగ్జామినేషన్ ఇంచార్జీ చంద్రశేఖర్,ఎంఈఓ కృష్ణయ్య,మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,జిల్లా రైతు బంధు సభ్యులు రవీందర్ రెడ్డి,సీనియర్ నాయకులు గోపిస్వామి, పిఆర్టియు జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్ర శేఖర్, మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయక్, కార్యదర్శి ఆంజనేయులు, గౌరవ అధ్యక్షులు సుదర్శన్ రావ్,జిల్లాలోని ఉపాధ్యాయ పిఈటిలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వనపర్తి మండల అధ్యక్షునిగా రవికిరణ్ యాదవ్



వనపర్తి : కాంగ్రెస్ పార్టీ వనపర్తి మండల అధ్యక్షునిగా కడుకుంట్ల గ్రామానికి చెందిన రవికిరణ్ యాదవ్‌ను ఆ పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ గాంధీ భవన్ నుండి వనపర్తి జిల్లాలోని అన్ని మండలాలకు అధ్యక్షులను ప్రకటించింది. దానిలో భాగంగా వనపర్తి మండల అధ్యక్షులుగా రవికిరణ్ యాదవ్ నియమించడం కాంగ్రెస్ వర్గాలు హర్షాతిరేకలు వ్యక్తం చేశాయి. చాలా రోజులుగా కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తూ వస్తున్న రవికిరణ్ కు పార్టీ గుర్తించి పదవి ఇవ్వడాన్ని కాంగ్రెస్ వర్గాలు అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశాయి. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, కాంగ్రెస్ రాష్ట్ర యువత అధికార ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి, పాండు సాగర్, ఆవుల రమేష్, శివ యాదవ్, యుగంధర్ రెడ్డి తదితరులు అభినందనలు తెలియజేశారు.

తెలంగాణ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ సంస్థ సభ్యులకు సన్మానాలు

రేవల్లి : రేవల్లి మండలం నాగపూర్ గ్రామానికి చెందిన " నాగం సురేందర్ రెడ్డి " తెలంగాణ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ సంస్థ టెక్నికల్ కమిటీ సభ్యుడిగా ఆగస్టు, 27, 2023న,నియమించారు. సందర్భంగా, ఆయనను తెలంగాణ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీ కరణ సంస్థ టెక్నికల్ చైర్మన్ శ్రీ కోటేశ్వరరావు, ఆ సంస్థకు చెందినటువంటి ఉద్యోగస్తులు సన్మానించారు.తెలంగాణ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ సంస్థ టెక్నికల్ కమిటీ చైర్మన్, శ్రీ కోటేశ్వరరావు మాట్లాడుతూ, వ్యవసాయంలో విచక్షణారహితంగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకంతో పెట్టుబడులు పెరిగి రైతుకు సాగు గిట్టుబాటు కావడంలేదు.సేంద్రియ వ్యవసాయాన్ని ఆస్ట్రేలియా, బ్రెజిల్, స్విట్జర్లాండ్, అమెరికా వంటి దేశాల్లో ఎక్కువగా చేస్తున్నారు. భారతప్రభుత్వ వ్యవసాయశాఖ 2005లో జాతీయ సేంద్రియ ఉత్పత్తుల పథకం ప్రవేశపెట్టింది. మనదేశంలో బాసు మతి బియ్యం, పప్పుధాన్యాలు, నూనెగింజలు, సుగంధద్రవ్యాలు, పండ్లు, కూ రగాయలు, చెరకు, తేయాకు వంటి పైరు కొంతమేర సేంద్రియ విధానంలో సాగుచేస్తున్నారు. ఔషధ మొక్కలు, తేనె వంటి అటవీసంపద, జీవన ఎరువులు వగైరా సేంద్రియ ఉత్పాదకాలను ధృవీకరించే సేవల్ని తెలంగాణ రాష్ట్ర సేంద్రియ ధృవీకరణ సంస్థ అందిస్తుంది అని ఆయన అన్నారు.

అంగన్ వాడీలను సక్రమంగా నడపాలి

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని గ్రామాలలో ఉన్నా అంగన్వాడి సెంటర్లను సక్రమంగా నడపాలని ఎంపీడీఓ నాగేందర్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఇటీవల పంచాయతి కార్యదర్శులకు అంగన్ వాడి సెంటర్లను అప్పగించినందున మంగళవారం నాడు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ సీడీపీఓ భారతి ఎంపీడీఓ సమక్షంలో పలు అంశాలపై వివరించారు.సెంటర్లలోని బియ్యం,పోషకాహార సదుపాయాలు ఎంత మేరలో ఉన్నాయో అవి పంచాయతి కార్యదర్శులకు తెలిపి అప్పజెప్పారు.పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి అంగన్వాడిలను నడపాలని సూచించారు. కార్యక్రమంలో మండలంలోని గ్రామాల పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ- వీపనగండ్ల.

మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య కార్యాలయం దగ్గర వివో ఎ ల వేతనాలు పెంచినందుకు సీఎం కేసీఆర్ చిత్రపటానికి వివో ఏ ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వరయ్య, నాగయ్యలు పాలాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ వేతనాలు 3000 నుంచి 5000 పెంచినందుకు సీఎం కేసీఆర్ కు, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వివో ఏ,లు మండల మహిళా సమైక్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

విజయ భేరి మహాసభ" శంఖారావం

నవ తెలంగాణ-రేవల్లి

ఏఐసీసీ కార్యదర్శి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మాజీ మంత్రి డా" జిల్లెల్ల చిన్నారెడ్డి, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాడల పర్వతాలు సూచనల మేరకు రేవల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అన్ని గ్రామల అధ్యక్షులు, గ్రామ ఎంపిటిసిలు, గ్రామ సర్పంచులు ముఖ్యంగా అన్ని గ్రామాల బిఎల్ఏ.లు, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు అందరూ మండల పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల మీటింగ్‌లో పాల్గొనడం జరిగింది. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 నిమిషాలకు చర్చ జరిగింది.విజయ భేరి మహా సభకు అధిక జనాభాను సమీకరణ చేయాలని మీటింగ్ లో అందరూ మాట్లాడడం జరిగింది.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, కిసాన్ సెల్ అధ్యక్షులు చిన్నారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీను వాసులు, రాములు ఎంపీటీసీ, సత్యశీలా రెడ్డి, జైపాల్ రెడ్డి, ఎంపీటీసీ శాంతయ్య, సురేష్ గౌడ్, నాగిరెడ్డి, నాగసేసి తిరుపతయ్య మరియు పరూష రాములు పాల్గొనడం జరిగింది.

రెండవ విడత గొర్రెల పంపిణీ

నవ తెలంగాణ -రేవల్లి

రేవల్లి మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి గొర్రెల పంపిణీ పథకం ద్వారా, రెండో విడత లబ్ధిదారులకి మంగళవారం రేవల్లి మండల కేంద్రానికి చెందినటువంటి లోడే మల్లేష్, దాది నిరంజన్, గోపాల బుడ్డయ్య, బాయి మల్లేష్, దాది పర్వతాలు,గనమోని సురేష్ .మొత్తం ఆరు మంది లబ్ధిదారులకు, ఒక్కరికి 20 గొర్రెలు, ఒక పొట్టేలు, చొప్పున 126 గొర్రెలు పంపిణీ చేయడం జరిగింది,. గొర్రెల పంపిణీ కార్యక్రమంలో రేవల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ అలాగే బి ఆర్ఎస్ సీనియర్ నేత శివరాం రెడ్డి, యాదవ సోదరులు పాల్గొన్నారు.

వసతి గృహాలను దోమల రహితంగా తీర్చిదిద్దాలి

నవతెలంగాణ- వనపర్తి

ప్రభుత్వ వసతి గృహాలలో వంద శాతం దోమల రహితంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి వసతి గృహ పర్యవేక్షణకులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నాగవరం ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాలు ఎ, బి బాలుర కళాశాల వసతి గృహాల్లో కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ కుమారి రాచాల రశ్మిత రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించి విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఐఎఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రభుత్వ బీసీ వసతి గృహాలలో విద్యార్థులకు మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని అన్నారు వాతావరణ మార్పులకు అనుగుణంగా వచ్చే వ్యాధులను అరికట్టేందుకు విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు అలాగే విద్యార్థులు భోజనానికి ముందు మల విసర్జన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రంగా కడుకోవాలని సూచించారు వసతి గృహ ఆవరణ పరిసరాలు ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని సంక్షేమ అధికారులకు సూచించారు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులైన మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, మరియు డెంగు మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు అవసరమైన తగు చర్యలు తీసుకుంటూ, వసతి గృహాలలో 100% దోమల రహితాంగా ఉండేవిధంగా వసతి గృహ సంక్షేమ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు ఎస్. ఆంజనేయులు, ఎస్. రమేష్ గౌడ్, వసతి గృహ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మనసున్న తెలుగు దినపత్రిక
వనపర్తి
బుధవారం | సెప్టెంబర్ 13, 2023 | www.navatelangana.com

మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం



మదనాపురం : మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.మదనాపురం మండల కేంద్రంలోని ఆంజనేయుని దేవాలయం దగ్గర మంగళవారం ఆయా గ్రామాల ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలను అందించి మాట్లాడారు.వినాయక చవితి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ.. మట్టి వినాయక ప్రతిమలపై వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి జన్ను పద్మావతమ్మ,జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్,మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి,సర్పంచులు రామ్ నారాయణ,వాకిటి సత్యం,ఎంపిటిసి కురుమన్న,మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, సీనియర్ నాయకులు గోపిస్వామి, ప్రవీణ్ రెడ్డి, దేశి వెంకటేష్ యాదవ్, అచ్యుతా రెడ్డి,మనోజ్ కుమార్,శ్రీనివాసులు పాల్గొన్నారు.

కొత్తకోటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కలేనా..?

- అసెంబ్లీలో ప్రకటనపై పాలాభిషేకాలు వ్యర్థం..
- దూరం పంపలేక మధ్యలో ఆపేస్తున్న చదువులు..
- ప్రకటనలకే పరిమితం
- చొరవ తీసుకోవాలంటున్న విద్యార్థి సంఘాల నాయకులు



నవతెలంగాణ -మదనాపురం

కొత్తకోట మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కలగానే మిగిలింది. .కొత్తకోటకు పక్క మండలాలు అమరచింత, మదనాపురం, ఆత్మకూర్, అడ్డాకుల,పెద్ద మందడి మండలాల విద్యార్థులు ఇంటర్ వరకు చదువుకోడానికి కొత్తకోట కళాశాలలకు వస్తుంటారం టున్నారు.ఇంటర్ తరువాత డిగ్రీ చదవ డానికి కళాశాల లేకపోవడంతో అమ్మాయిల తల్లితండ్రులు దూరం పంపలేక చదువులను మధ్యలో ఆపెస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. మహబూబ్ నగర్,వనపర్తి వెళ్లాలంటే పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.2014 ఎన్నికల సమయంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం హామీ ఇచ్చిన దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి గెలిచాక హామీని మరిచిపోయారని,అదేవిదంగా 2018లో ముందస్తు ఎన్నికలు వస్తున్నాయనే నేపత్యంలో అసెంబ్లీలో 2018 మార్చి 24వ తేదీన అప్పటి విద్యా శాఖ మంత్రి కడియం శ్రీహరి కళాశాల కొత్తకోటకు మంజూరు అయ్యిందని ప్రకటనలు చేశారన్నారు. సంతోషంలో మునిగిన స్థానిక నాయకులు పాలాభిషేకాలు చేశారు కానీ.. ఐదేండ్ల వ్యవధిలో డిగ్రీ కళాశాల ఏర్పాటుపై ఊసే లేదని విమర్శలు గుప్పిస్తున్నారు.ప్రతిపక్ష నాయకులు,తల్లితండ్రులు,యువతీ, యువకులు ఎంత మొత్తుకున్నా కనీసం చలనం కూడా లేకపోతుందని అసహనం వ్యక్త పరుస్తున్నారు.ఇప్పటికైనా బీద ప్రజల కోసం, అమ్మాయిల చదువులను దృష్టిలో ఉంచుకొని అన్ని సౌకర్యాలు కలిగిన కొత్తకోట మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఉన్నత అధికారులను,ప్రజా ప్రతినిధులను ప్రజలు కోరుతున్నారు.

ఐదేండ్ల వ్యవధిలో డిగ్రీ కళాశాల ఏర్పాటుపై ఊసే లేదు.ప్రతిపక్ష నాయకులు,తల్లితండ్రులు,యువతీ, యువకులు ఎంత మొత్తుకున్నా కనీసం ప్రభుత్వానికి చలనం కూడా లేకపోతుందని అసహనం వ్యక్త పరుస్తున్నారు.ఇప్పటికైనా బీద ప్రజల కోసం, అమ్మాయిల చదువులను దృష్టిలో ఉంచుకొని అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ఇంటర్ తరువాత డిగ్రీ చదవడానికి కళాశాల లేకపోవడంతో అమ్మాయిల తల్లితండ్రులు దూరం పంపలేక చదువులను మధ్యలో ఆపెస్తున్నారని సూచిస్తున్నారు.

ప్రకటనలకే పరిమితమవుతున్న ప్రజాప్రతినిధులు



ప్రజాప్రతినిధులు ప్రకటనలకే పరిమితం అవుతున్నారు. తల్లితండ్రులు, విద్యార్థులు ఎంత వేడుకున్నా ఫలితమే లేదు.ప్రధానంగా అలసత్వం వీడి అసెంబ్లీ ప్రకటన మాదిరిగా కళాశాల ఏర్పాటు చేయాలి.లేకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం.

నాయిని ప్రవీణ్ కుమార్
యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు..కొత్తకోట

ఐదేండ్ల కాలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుపై ఊసే లేదు



ఇంటర్ తరువాత డిగ్రీ చదవడానికి కళాశాల లేకపోవడంతో అమ్మాయిల తల్లితండ్రులు దూరం పంపలేక చదువులను మధ్యలో ఆపెస్తున్నారు. ఎంత మొత్తుకున్నా కనీసం అధికారులకు, ప్రభుత్వానికి చలనం కూడా లేకపోతోంది. ఐదేండ్ల వ్యవధిలో డిగ్రీ కళాశాల ఏర్పాటుపై ఊసే లేదు.

మొగిలయ్య ,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు

ఎంతో మందికి సులభంగా ఉంటుంది..



అధికారులు,ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే చుట్టు పక్కల ఉన్న నాలుగు మండలాల యువతీ, యువకులకు సులభంగా ఉంటుంది. కొత్తకోట ఉన్నత చదువుల నిలయంగా మారుతుంది. హామీలను బంద్ చేసి అందరి ఆశయాల కోసం స్థానిక ఎమ్మెల్యే కళాశాలను ఏర్పాటు చేయడానికి కృషి చేయాలి.

ఎం.డి అక్బర్, ఎన్ఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

టెట్ నిర్వహణ నిర్లక్ష్యం వహించదు

- జిల్లా అధికారులకు కలెక్టర్ ఆదేశం



నవతెలంగాణ- వనపర్తి

టెట్ పరీక్షల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సెంటర్ సూపర్వైజర్లకు డిపార్ట్మెంట్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఉదయం టెట్ పరీక్షలు నిర్వహణకు బాధ్యులైన సెంటర్ సూపర్వైజర్లు మరియు జిల్లా అధికారులకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొన్నారు జిల్లాలో ఉదయం 9:30 నుంచి 12:30 గంటల వరకు 30 సెంటర్లు మధ్యాహ్నం రెండున్నర నుంచి ఐదు గంటల వరకు 25 సెంటర్లలో టెట్ పరీక్షలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వనపర్తి కొత్తకోట లలో టేట్ పరీక్షలు నిర్వహిస్తారు. సెంటర్లో మాస్ కాపీయింగ్ కు అవకాశం లేదని పరీక్షకు హాజరయ్యే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించాలని సెల్ ఫోన్ చేతి గడియారాలు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు ఎలాంటి అవకాశం ఇవ్వకూడదని ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్ష హాల్లోకి అనుమతి ఇవ్వాలని ఆయన కోరారు సరైన సమయంలో పరీక్షా కేంద్రాలకు చేరుకున్న వారికి మాత్రమే అవకాశం ఉంటుందని అన్నారు పరీక్షా కేంద్రాలలో ఇంతవరకు బందోబస్తు ఏర్పాట్లు చేయటానికి పోలీస్ శాఖకు ఆదేశాలు ఇచ్చామని సెంటర్ సూపర్వైజర్లు గమనించాలని సూచించారు.ఓఎంఆర్ షీట్స్ సంబంధించిన అభ్యర్థులకు మాత్రమే అందించాలని కోడ్ నెంబర్ జాగ్రత్తగా పరిశీలించాలని సీటింగ్ ప్లాన్ పరీక్షా కేంద్రం వెలుపల ప్రదర్శించాలని ఆదేశించారు. పరీక్షలు పూర్తయిన తర్వాత క్లోజ్డ్ వెహికల్స్ లో ఓఎంఆర్ షీట్లు తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.టెట్ పరీక్షల నిర్వహణలో ప్రత్యక్షంగా పాల్గొనే బాధ్యులైన సెంటర్ సూపర్వైజర్లకు డిపార్ట్మెంట్ అధికారులకు అసిస్టెంట్ కమిషనర్ ప్రభుత్వ పరీక్షలు అధికారి జి ఎం ఎం మధుకర్ జిల్లా విద్యాధికారి నరహరి శిక్షణ తరగతులు నిర్వహించారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ -వనపర్తి

రాష్ట్ర ఔట్సోర్సింగ్ జేఏసీ పిలుపుమేరకు వనపర్తి కలెక్టరేట్ సమీకృత భవనంలో వివిధ డిపార్ట్మెంట్లలో, జిల్లాలోని వివిధ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, మంగళవారం కలెక్టర్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్రజేఏసీ పిలుపుమేరకు రెండు రోజులు నిరసన ఉంటుందన్నారు. చాలీచాలని వేతనంతో కుటుంబాలు గడవటం లేదని ఆవేదన వ్యక్తం ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు జగదీశ్వర్ రెడ్డి, పరశురాముడు, భాస్కర్, వహీద్, శ్రీనివాసులు ,పవన్ కుమార్, విజయ కుమార్, పవన్, రవి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను పర్మినెంట్ చేయాల్సిందే : సీఐటీయూ



వనపర్తి : అంగన్వాడీలను పర్మినెంట్ చేయాల్సిందేనని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె రెండవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు, హెల్ప్ ర్స్, మినీ టీచర్స్ సెంటర్స్ బంద్ చేసి తమ హక్కుల సాధన కోసం పోరాడుతున్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్టాంజనేయులు పాల్గొని ప్రసంగించారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. కనీస వేతనం 26,000/- చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్కు 10 లక్షలు, హెల్పర్ కు 5 లక్షలు ఇవ్వాలని, చివరి జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడిలపై అధికారులు అనేక రకాల వేధింపులు ఆపాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం .రాజు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శారద ,జిల్లా కార్యదర్శి బి. నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బి .కవిత , సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, జిల్లా ఉపాధయక్షులు. బొబ్బిలి నిక్సన్ ,జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మయూరి, రమాదేవి, సునీత, రాధ , సుమతి , నాగేంద్రమ్మ ,భాగ్యలక్ష్మి, అరుణ, జ్యోతి , విజ్జు లతా ,విజయభారతి, అలివేల, ఈశ్వరమ్మ ,భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాడి వేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం నందు మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు సమావేశం వాడి వేడిగా జరిగింది ప్రతిపక్షా పార్టీల కౌన్సిలర్లు మా వార్డుకు సరైన సిబ్బందిని కల్పించడం లేదని బిఆర్ఎస్ కౌన్సిలర్లకు సహకరిస్తున్నారని కనీసం బిఆర్ఎస్ పార్టీ చిన్నచితక లీడర్లకు ఇచ్చినటువంటి మర్యాద కౌన్సిలర్లకు ఇవ్వడం లేదన్నారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ పలు అంశాలతో కూడిన అజెండాను ప్రవేశపెట్టారు. వనపర్తి లో అన్ని రకాల వ్యాపార సంస్థలలో ప్లాస్టిక్ వాడకం పై నిషేధమును అమలుపరచాలని దీన్ని ఉల్లంఘించిన వారిపై జరిమానా కింద 5000 రూపాయలు వసూలు చేయాలని జిల్లా ప్రజలు ఎవరైనా ప్లాస్టిక్ వాడినట్లయితే వారికి 500 రూపాయల చొప్పున జరిమానా విధించాలన్నారు. ప్రధాన కూడళ్ళు రహదారులు చౌరస్తాలలో రహదారులకు ఇరువైపున సెంట్రల్ లైటింగ్ పోల్స్ కు ఇతర ప్రాంతాలలో ఫ్లెక్సీ లకు మున్సిపల్ అనుమతి తప్పకుండా తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

వీపనగండ్ల : కొల్లాపూర్ లో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని 16 తేదీన సీఎం కేసీఆర్ ప్రారంభించడం జరుగుతుందని ఎంపీపీ కమలేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయా గ్రామాల్లోని నాయకులతో కలిసి కేసీఆర్ సభను జయప్రదం చేయాలని కోరుతూ సమావేశాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల నుంచి భారీ ఎత్తున ప్రజలను సమీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, సర్పంచులు విజయకుమార్, రామేశ్వరరావు, తూముకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు మల్లయ్య యాదవ్, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాపల సాయిబాబా నాయకులు, కరుణాకర్ రెడ్డి, ఎత్తం, బాలస్వామి, గోపాల్ దీన్నే ఉపసర్పంచ్ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

వీరవనిత ఐలమ్మ చరిత్రను చదవాలి : ఐద్వా



వనపర్తి : వీరవనిత ఐలమ్మ చరిత్రను ప్రతి ఒక్కరూ చదవాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ 37వ వర్ధంతి వేడుకలను స్థానిక ఎస్సీ మేనేజ్మెంట్ హాస్టల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలీల మాట్లాడుతూ ఐలమ్మ 1919లో వరంగల్ జిల్లా కిష్టాపురంలో చాకలి కుటుంబంలో ఓరుగంటి మల్లన్న ,సాయిలీల దంపతులకు జన్మించారన్నారు. 11 ఏళ్ల వయసులోనే పాలకుర్తి కి చెందిన చిట్యాల నరసయ్యతో పెళ్లయిందన్నారు. వారి కులవృత్తి బట్టలు ఉతకడం వృత్తి మాన్యంగా లభించిన నాలుగు ముళ్ళ భూమి సాగు చేయడం వాళ్లకు బతుకుదెరువు మార్గాలు వారికి ఐదుగురు సంతానం ఒక కూతురు పుట్టిందన్నారు. 1930 నుండి నైజాం ప్రభుత్వం విద్య అభివృద్ధి వ్యాపార ప్రయోజనాలు మొదలైన లక్ష్యాలతో పనిచేస్తున్న ఆంధ్ర మహాసభ 1940 నాటికి ఆర్థిక రాజకీయ అంశాలను బోధించే స్థాయికి వచ్చింది ఆంధ్ర మహాసభ సత్యం కేసులో నిర్బంధంలో ఉన్న వారి కోసం న్యాయపోరాటం చేయటం, ఐలమ్మ పొలంలో పంట కోసుకొని పోవటానికి పంపించి విసునూరి రామచంద్రారెడ్డి చేసిన ప్రయత్నాన్ని తిప్పి కొట్టరని తెలిపారు. ఈనాడు బహుళ జాతి కంపెనీలు పెట్టుబడి దారులు బకాసురులయ్యారు. ఎదురు తిరిగి వారి భూములను 10 లక్షల ఎకరాల భూమిని ప్రజలకు పంపిణీ చేశారు. దేశ ప్రజా ప్రభుత్వాలు విదేశీ పెట్టుబడులను ఆహ్వానించే సంబరంలో భూ బకాసురుల పక్షము వహించియి. చివరి రోజుల్లో మనమరాలు ఇంట్లో జీవిస్తూ సెప్టెంబర్ /10 /1985 లో తుది శ్వాస విడిచారు. కార్యక్రమంలో నిషిత సంధ్యా రాణి అశ్విని హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

వనపర్తి : నేటి ఆధునిక సమాజంలో టెక్నాలజీని ఉపయోగించి దోపిడీకి పాల్పడుతున్న, గురవుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని వనపర్తి జిల్లా మొదటి ఆదరణకు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి బి రవి కుమార్ సూచించారు. జిల్లా న్యాయ సేవా సంస్థ ఆదేశానుసారం జిల్లా కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డులో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మెంబర్ ఉత్తరయ్య, జిల్లా న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షులు డి కృష్ణయ్య ,సఖి కేంద్రం నిర్వాహకురాలు కవిత, కార్మికులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

కల్వకుర్తి : మున్సిపల్ శాఖలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆంజనే యులు మాట్లాడుతూ మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయా లని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యం కాపాడడమే కాకుండా అన్ని వర్గాల ప్రజల అవసరాలను తీరుస్తున్న మున్సిపల్ కార్మికుల విషయంలో రాష్ట్ర ప్రభు త్వం సానుకూలంగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్క ర్స్ యూనియన్ నాయకులు శ్రీశైలం, రమేష్, శ్రీను, చంద్రయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు బెడ్ పరుపుల వితరణ



అచ్చంపేట రూరల్ : అచ్చంపేట పట్టణంలో గల శ్రీ సరస్వతీ శిశుమంది ర్ పాఠశాలకు అనుబంధంగా నడుస్తున్న వనవాసి సేవా ప్రకల్ప బాలుర హస్టల్ లోని ఆదివాసి విద్యార్థులకు ఏకల్ ఆరోగ్య ఫౌండేషన్ ఆఫ్ ఇండియా బెంగుళూరు వారు విద్యార్థులకు 30బెడ్ పరుపులు మంగళవారం వితరణ చేశారని పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మంతటి క్రాంతి కుమార్ తెలిపారు. సంస్థ ప్రతి నిధు లు శాంతి సహకారంతో విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో మిర్యాల సుధాకరయ్య, కోట భాస్కర్, కేతేపల్లి వెంకటేష్, వీర బొమ్మ లక్ష్మీ నరసింహ, నాగరాజు, ఇందిరమ్మ, ఉదయ కుమారి పాల్గొన్నారు.

ఘనంగా డీసీసీ అధ్యక్షుడి జన్మదినం

వంగూరు : నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా మండల కేంద్రంలో కేక్ కట్ చేసి అరటి పండ్లు పంచారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పండిత్ రావు, ఎంపీటీసీ రమేష్ గౌడ్, జనార్ధన్, యాదగిరిరావు, జగపతిరావు, దశరథం, జంగయ్య, గెల్వయ్య, చంద్రయ్య, శ్రీను, శివశంకర్, గఫూర్ ఉన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సహాయం



బిజినేపల్లి : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలెంలో 2019-20 పదో తరగతి బ్యాచ్, గుడ్లనర్వ గ్రామానికి చెందిన తండ్రి లేని పేద విద్యార్థిని వట్టెం సౌజన్యకు హైదరాబాద్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుటకు మూడేళ్ల నుంచి పాలెం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు క్లాస్‌మెంట్ క్లబ్ బిజినపల్లి అధ్యక్షుడు గాడి సురేందర్ రూ.90 వేలు ఆర్థిక సహాయం అందించి ఆమె పాలిటెక్నిక్ పూర్తి చేయుటకు సహకరిం చారు. ఆ అమ్మాయి ఈ సంవత్సరం ఈ సెట్ పరీక్ష రాసి సీవీఎస్ఆర్ కళాశాల లో బీటెక్ కంప్యూటర్ సైన్స్‌లో సీటు సాధించింది. మళ్లీ ఈ సంవత్సరానికి సురేందర్ రూ.30వేల ఆర్థిక సహాయం అందించారు. ఆ అమ్మాయికి ఇంకా రూ.30వేల సహాయం అవసరం ఉన్నందున వీలైన దాతలు స్పందించి పేద విద్యార్థినికి సహాయం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ డివిజన్ క్లాస్‌మెంట్ క్లబ్ అధ్యక్షుడు చంద్రమోహన్, కోశాధికారి ఎండి.ఖాజా, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, పూర్ణ, చంద్రకళ పాల్గొన్నారు.

కోడేరు నుంచి అచ్చంపేటకు ప్రత్యేక బస్సు



కోడేరు : కోడేరు మండల కేంద్రం నుంచి లింగాల మీదుగా అచ్చంపేటకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి మండల ప్రజ లు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దు రెడ్డి రఘువర్ధన్ రెడ్డి, సర్పంచ్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రత్యే క బస్సు సౌకర్యం కల్పించినట్లు వారు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, హై స్కూల్ చైర్మన్ మేడిమాకుల శేఖర్, డేగ రాజు, యాపచెట్టు లాలు పాల్గొన్నారు.

నేడు ముఖ్య కార్యకర్తల సమావేశం

కోడేరు : మండల కేంద్రంలో జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశానికి ప్రతి ఒక్కరూ విధిగా బుధవారం హాజరుకావాలని మండల అధ్యక్షుడు సూర్య రాజ శేఖర్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య కార్యకర్తల సమా వేశం కొత్తగా నిర్మించిన మంత్రాలమ్మ దగ్గర గల గోదాం దగ్గర బుధవారం సాయంత్రం 4గంటలకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశా నికి సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, హర్షన్న అభిమానులు, నాయకులు, కార్యకర్తలు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

కందనూలు : జిల్లా కేంద్రంలో 13న నాగర్‌కర్నూల్ ఎక్సైజ్ సీఐ కార్యాల యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ద మిషన్ వ్యవస్థాపక అధ్య క్షుడు ఎక్సైస్ సీఐ ఏడుకొండలు తెలిపారు. కలెక్టర్ ఉదయ్‌కుమార్, ఎస్పీ మనో హర్, ఎక్సైజ్ శాఖ అధికారులు దత్త రాజ్ గౌడ్, షేక్ ఫయాసుద్దీన్‌లు ఉదయం 10గంటలకు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించను న్నట్లు ఆయన తెలిపారు.

యువకుడు అదృశం



తెలకపల్లి : యువకుని అదృశ్యంపై కేసు నమో దు చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. హెడ్ కానిస్టేబుల్ జి.వెంకటేశ్వర్లు వివరాల ప్రకారం మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామానికి చెందిన బయోల బుగ్గ స్వామి(19) ఈనెల 7న ఉద్యోగం కోసం(పనికోసం) తన తల్లితో చెప్పి హైదరాబాద్ వలస వెళ్లాడని, అప్పటి నుండి అతడి చరవాణి స్విచ్ ఆఫ్, ఆచూకీ తెలవకపోవడంతో కుటుంబ సభ్యులు అతనిని వెతికిన ఆచూకీ లేకపోవడంతో మంగళవారం యువకుడు తండ్రి బయోల వెంకటస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో వ్యవసాయ కూలి మృతి

ఊరుకొండ : జార్ఖాడ్ రాష్ట్రం నుండి బతుకుదెరువు కోసం తెలంగాణ రాష్ట్రానికి వచ్చి విద్యుత్ షాక్కు గురై కానరాని లోకాలకు వెళ్లిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం రాచాలపల్లి గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై డి.లెనిన్ తెలిపిన వివరాల ప్రకారం.. జార్ఖాండ్ జిల్లా, చత్ర మండలం, సర్దామ్ గ్రామానికి చెందిన విన్ దా బయ్యన్ కుమారుడు రోషన్ కుమార్(22) నెల రోజుల క్రితం ఊరుకొండ మండలం రాచలపల్లి గ్రామానికి చెందిన విక్రమ్‌రెడ్డి దగ్గర తన స్నేహితులు చందన్ జేసీబీ డ్రైవర్‌గా, సురేష్ కుమార్ తోటపనులు చేస్తుండగా రోషన్‌కుమార్ పశు వులను మేపడం, పాలు పిండడం పనులు చేసేవాడు. సోమవారం మధ్యాహ్నం నుంచి కరెంట్ లేకపోవడంతో సాయంత్రం వ్యవసాయ పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి చూడగా ట్రాన్స్‌ఫార్మర్ ఫీస్ వైరు తెగి ఉండడం గమనించి కర్ర సాయంతో వైరు సరి చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు కుడి చేతికి తగిలి విద్యుత్ షాక్కు గురై కిందపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుని సోదరుడు రాజ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతునట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన దేశావత్ బోజ్యా నాయక్



కొల్లాపూర్ రూరల్ : మండల పరిధిలోని ముక్కిడిగుండం, బొడ బండ తాండ, రామ్ నాయక్ తాండ గ్రామాలకు చెందిన ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి అనుచరుడు మాజీ సర్పంచ్, సింగిల్ విండో డైరెక్టర్ దేశావత్ బోజ్యా నాయక్, ప్రధాన అనుచరుడు గట్టు నాయక్, బీఆర్ఎస్ నాయకులు మంగళవారం మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

మంత్రి కొప్పులను కలిసిన ఫుడ్ కమిషన్ చైర్మన్



నవతెలంగాణ-వెల్దండ

తెలంగాణ సంక్షేమ శాఖ రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను రాష్ట్ర ఫుడ్ కమి షన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ నూతనంగా ఎన్నికైన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డిని శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

గంగారం క్షేత్ర సందర్శన



నవ తెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని దత్తత గ్రామం గంగారంలో పాలెం వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎన్.సుమలత, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భాను శ్రీ వివిధ పంటలు పత్తి, మిరప, బంతి, వంకాయ పంటలను పరిశీలించారు. వంకాయ కాయ, కాండం తొలుచుపురుగు సమస్యను గుర్తించారు. మిరపలో వడలు తెగులు, పత్తి రసం పీల్చే పురుగులు, వడలు తెగులు గమనించారు. బంతిలో సుడోమోనస్ జీవసిలింద్రం ద్వారా నేల ద్వారా వ్యాపించే తెగులు తట్టుకునేందుకు మొక్క మొదల్లో సుడోమోనస్ ద్రావణాన్ని పోసుకోవాలని రైతులకు తెలిపారు. బంతి మొక్కల పోసే విధానం తెలియజేశారు. అంతేకాకుండా బంతి మొదట మొక్క తుంచి వేయడం వలన పూత ఎక్కువగా వస్తుందని రైతులకు తెలిపారు.

15న టెట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్



కందనూలు : జిల్లాలో ఈనెల 15న నిర్వహించే టెట్ పరీక్షలను పకడ్బందీ గా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సీడీఓసీ ప్రజావాణి హాల్‌లో జిల్లా విద్యా శాఖాధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టెట్ పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై నిర్వహించిన సమన్వయ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టెట్ పరీక్షలను అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ పరీక్షలు 15వ తేదీన ఉదయం, మధ్యాహ్నం నిర్వహిస్తా రన్నారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు మొదటి పరీక్ష, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5గంటల వరకు రెండవ పరీక్ష నిర్వహిస్తారన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో మొత్తం 15,007మంది అభ్యర్థులు టెట్ పరీక్ష రాయానున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 8,539 మంది విద్యార్థు లు, మధ్యాహ్నం 6,468మంది పరీక్షలు రాయనున్నారన్నారు. ఈ పరీక్షల నిర్వ హణకు జిల్లాలో ఉదయం 36 సెంటర్లు, మధ్యాహ్నం కొరకు 28 సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 15న నిర్వహించే పరీక్షలో హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష ప్రారంభం కావడానికి ముందే పరీక్ష కేంద్రంలో ఉండాలని సూచించారు. ఉదయం 8.45గంటల తరవాత ఎవరు వచ్చిన అనుమతించమ ని, అదేవిధంగా మధ్యాహ్నం 2.15వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతి స్తారన్నారు. అభ్యర్థులు ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లు తీసుకురావద్దని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా హాల్ టికెట్‌లు డౌన్ లోడ్ చేసుకున్నప్పుడు ఒకవేళ ఫోటో లేకుండా హాల్ టికెట్ డౌన్‌లోడ్ అయితే ఫోటో అతికించి గెజిటెడ్ అధికారితో సంతకం చేయించుకొని రావాలని విద్యార్థులను సూచించారు. విద్యార్థులకు గేటు దగ్గర పకడ్బందీగా చెకింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల భద్రత కోసం పోలీసు శాఖ బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేయాల న్నారు. జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల పర్యవేక్షణకు జిల్లాస్థాయి అధికారులను, నోడల్ అధికారులను నియమిం చినట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యుత్ శాఖ నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాల నిఘాలోనే పేపర్లు తెరవాలన్నారు. మునిపాలిటీ నుంచి శానిటేషన్, తాగునీటి సరఫరా, మరుగు దొడ్ల నిర్వహణ ఏర్పాట్లు, పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో లైట్లు, ఫ్యాన్ల ఏర్పాటుతో పాటు గాలి, వెలుతురు ఉండే విధంగా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ అధికారులు పరీక్షా సమయాలను అనుసరించి ఆర్టీసీ బస్సులను సజావుగా నడపాలన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించే విధంగా ఇన్విజిలేటర్లకు, ఇతర సిబ్బందికి శిక్షణ బాగా ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమన్వయ సమావేశంలో అదనపు కలెక్టర్ దీపక్ కుమార్, సీతారామ రావు, జిల్లా విద్యా శాఖాధికారి గోవిందరాజులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

2023-24 సంవత్సరానికి జిల్లా వార్షిక క్రెడిట్ ప్లాన్‌ను ఆవిష్కరణ

2023-24 సంవత్సరానికి సంబంధించిన వార్షిక క్రెడిట్ ప్లాన్‌లోని అంచనాలు మొత్తం రూ.5764.61కోట్లు ఉండనున్నట్లు తెలిపారు. మంగళ వారం కలెక్టర్ ఛాంబర్‌లో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ద్వారా రూపొందించిన వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో గత ఏడాది లక్ష్యం (2022-23) కంటే రూ.939.48కోట్లు పెరిగిందన్నారు. ఇందులో ప్రాధాన్యతా రంగానికి రూ.5574.86కోట్లు కేటాయించారన్నారు. జిల్లాలో వ్యవసాయం ప్రధాన ఉపాధి కావడంతో రుణ ప్రణాళికలో వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత లభించిందన్నారు. వ్యవసాయ రంగానికి రు.4964.80 కోట్లు అంటే మొత్తం క్రెడిట్ ప్లాన్‌లో 86.73శాతం కేటాయించారన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ నర్సింగ్ రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్, బ్యాంకర్లు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు అందరూ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ ప్రజావాణి హాల్‌లో జిల్లా ఎస్పీ కే.మనోహర్‌తో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. సెప్టెంబర్ 16న రాష్ట్ర ముఖ్యమంత్రి కొల్లాపూర్‌లోని నార్లపూర్ రిజర్వాయర్ వద్ద పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించనున్నారని, అందులో భాగంగా కంట్రోల్ రూమ్ వద్ద స్విచ్ ఆన్ చేసి ఇంటేక్ వద్ద కృష్ణానదికి పూజలు చేసి పూలు వదులుతారన్నారు. అనంతరం సింగోటం చౌరస్తా వద్ద భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కే.మనోహర్, అదనపు కలెక్టర్ దీపక్ కుమార్, సీతారామ రావు, అడిషనల్ ఎస్పీ భరత్, జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, తదితరులు పాల్గొన్నారు.



సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి చేయాలి : కలెక్టర్



కొల్లాపూర్ : ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు సకాలంలో పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపో తల పథకానికి ప్రారంభోత్సవం, సింగోటం చౌరస్తా వద్ద భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్న దృష్ట్యా మంగళ వారం రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సెక్రెటరీ కృష్ణాదిత్య, ఐఏఎస్, సెర్ప్ సీఈఓ గౌతమ్ పోత్రు, జిల్లా ఎస్పీ కె.మనోహర్‌తో కలిసి నార్లపూర్ కంట్రోల్ రూమ్ వద్ద ఏర్పాట్లు, ఇంటేక్ వద్ద చేపట్ట వలసిన ఏర్పాట్లు, బహిరంగ సభ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లను పర్యవేక్షించారు. కంట్రోల్ రూమ్ వద్ద పెండింగ్‌లో ఉన్న పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలని, ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాల్సిందిగా ఇరిగేషన్ అధికారులను ఆదేశిం చారు. ఇంటెక్ వద్ద షామియానా వేసి గ్రీన్ కార్పెట్ ఏర్పా టు చేయాల్సిందిగా ఆదేశించారు. అనంతరం ముఖ్య మంత్రి ప్రసంగించనున్న సభాస్థలిని పరిశీలించారు. 1.5 లక్షల మంది వీక్షించే విధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. మరుగుదొడ్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. పార్కింగ్ స్థలాలను చదును చేసి సిద్ధం చేయాలన్నారు. పెబ్బేరు, వనపర్తి, నాగర్‌కర్నూల్ మార్గాల ద్వారా వచ్చే వారికి రూట్‌ల వారీగా మొత్తం 7 పార్కింగ్ స్థలాలను గుర్తించారు. మరో పార్కింగ్ స్థలం వీఐపీలకు ఎంపిక చేశారు. ట్రాఫిక్ ఎక్కడ ఇబ్బందులు కలుగకుండా అన్ని ముందస్తు ప్రణాళికకు పకడ్బందీగా చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ దీపక్ కుమార్, ఆదనపు కలెక్టర్ రెవె న్యూ సీతారామ రావు, కొల్లాపూర్ ఆర్డీవో నాగరాజు, అడిష నల్ ఎస్పీ భరత్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్‌పై. షీ టీమ్ అవగాహన



కందనూలు : మహిళలకు, విద్యార్థినీలకు అండగా జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ కల్వ కుర్తిలో షీ టీమ్ వారి ఆధ్వర్యంలో మంగళవారం అవగా హన సదస్సు జిల్లా ఏఎస్పీ సీహెచ్.రామేశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మహిళలకు, విద్యార్థినీలకు మహిళ చట్టాల గురించి మాట్లాడుతూ షీ టీమ్ ఉపయోగాలు, డయల్ 100, ర్యాగింగ్/ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్‌లపై, అవగాహన కల్పించారు. విద్యార్థినిలు క్రమశిక్షణ, సామర్థ్యం, పాజిటివ్ ఆలోచనలతో జీవితంలో ముందుకు సాగాలన్నారు. పోలీసులు మహిళల, పిల్లల భద్రత కోసం నిరంతరం పని చేస్తున్నారన్నారు. మహిళలు, విద్యార్థినులు ఆపద సమయంలో డయల్100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712657676 లేదా క్యూఆర్ కోడ్ ద్వారా పిర్యాదు చేయవచ్చని, ఎలాంటి వేధింపులకి గురైనా అమ్మా యిలు మౌనంగా భరించవద్దని, ధైర్యంగా ముందుకి వచ్చి షీ టీమ్‌ని సంప్రదించాలన్నారు. నేటి కాలంలో బాల బాలిక లపై, మహిళలాలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఒంటరిగా ప్రయాణిస్తున్న సమయంలో ఏదైనా సమస్యను మౌనంగా భరించకుండా ముందుకు వచ్చి షీ టీమ్‌ని సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. విద్యార్థులు, యువతి యువకు లు సైబర్ క్రైమ్ బారిన పడకుండా అందరు సైబర్ క్రైమ్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. మిత్రులకు, కుటుంబ సభ్యులకు, సైబర్ క్రైమ్ బారిన పడకుండా అవగాహన కల్పించాలన్నారు. మీరు సైబర్ నేరగాళ్ళ చేతుల్లో మోసపో యినట్లుగా గుర్తిస్తే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు, డయల్ 100కి సమా చారం అందిస్తే వీలైనంత వరకు మీ డబ్బులు మీకు వస్తాయన్నారు. కార్యక్రమంలో షీ టీమ్ ఇంచార్జ్ విజయ లక్ష్మి, వెంకటయ్య సీఐ ఆంజనేయులు, ఎస్ఐ రమేష్, జూనియర్ కాలేజ్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ వేణు వారి అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడి ఉద్యోగులను బెదిరిస్తే ఊరుకునేది లేదు



తెలకపల్లి : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులను బెదిరిస్తే ఊరుకునేది లేదని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోపాస్ లక్ష్మణ్ అన్నారు. మంగళవారం తమ సమస్యలను పరిష్కరించి కనీస వేతనం రూ.26వేల చెల్లించాలని కోరుతూ మండల కేంద్రంలోని మండల కార్యాలయ ప్రాంగణంలో అంగన్వాడి ఉద్యోగులు చేపట్టిన నిరసన ధర్నా 2వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారికి మద్దతు ప్రకటించి మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి రిటైర్మెంట్ వయసు 60ఏళ్ల నిర్ణయించి ప్రమాద బీమా రూ.5లక్షల ఇవ్వాలన్నారు. బీఎల్ఓ డ్యూటీలను రద్దు చేయాలని, అర్హత ఉన్న హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. అంగన్వాడి ఉద్యోగులకు ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా వేసవి సెలవులు ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్‌లు టీచర్లకు రూ.10లక్షలు, హెల్పర్లకు రూ.5లక్షల చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. 2017 నుండి కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాగర్‌కర్నూల్ ప్రాజెక్ట్ కార్యదర్శి డి.చంద్రకళ, జహీరా బేగం, సుకన్య, అలివేల, సువర్ణ, మైబమ్మ, రాములమ్మ పాల్గొన్నారు.

కొల్లాపూర్ : అంగన్వాడీలకు కేంద్రం పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలని అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి నీరజ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలకు కనీస వేతన రూ.26వేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కొల్లాపూర్ ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో అంగన్వాడీల సమ్మె రెండో రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్, అంగన్వాడీలు లక్ష్మీదేవి, నాగమణి, రమాదేవి, నిర్మల, ఈశ్వరమ్మ, పెంటమ్మ, పద్మ, సఫియా సుల్తానా, కంరునిస్సా బేగం, షాహీన్, సపియ, పుష్పలత, జమ్రుద్ బేగం, జయమ్మ పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలకు కనీస వేతన రూ.26వేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పెంట్లవెల్లి అంబేద్కర్ చౌరస్తాలో అంగన్వాడీలు నిరవధిక సమ్మె చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీల సెక్టార్ కార్యదర్శి రమాదేవి, పుష్ప, సువర్ణ, వెంకటమ్మ, గోవిందమ్మ, కృష్ణవేణి, వరలక్ష్మి పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించలని అంగన్వాడి వర్కర్ల నాయకురాలు శారద అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలకు కనీస వేతన రూ.26వేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రెండో రోజు తిమ్మాజిపేట మండల కేంద్రంలో అంగన్వాడి వర్కర్లు నిరవధిక సమ్మె నిర్వహించారు. కార్యక్రమంలో సువర్ణ, సుమిత్ర, నిర్మల, శారదా, సరిత, సువర్ణ, పద్మ, అలివేల, రమేశ్వరి, నిర్మల, పద్మ పాల్గొన్నారు.

వంగూరు : అంగన్వాడి ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివరాములు డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం వంగూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో రెండవ రోజు అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు అనసూయ, ప్రధాన కార్యదర్శి శిరీష, మండల నాయకులు అరుణమ్మ, సుచరిత, లక్ష్మమ్మ, అలివేల, ఉమారాణి, గోవు సూర్య పాల్గొన్నారు.

వెల్దండ : ఎన్నో ఏళ్లుగా వెట్టిచాకిరి చేస్తున్న అంగన్వాడి ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా అంజనేయులు కోరారు. మంగళవారం వెల్దండ తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న దీక్షలకు హాజరైన ఆయన మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ అంగన్వాడి కార్యకర్తలు వరూధిని, మెర్లిన్, ఊర్మిళ, రాములమ్మ శివలీల, మల్లమ్మ విజయలక్ష్మి పాల్గొన్నారు.

సాయుధ రైతంగా పోరాటంలో నిజమైన వారసులు కమ్యూనిస్టులే : వర్ధం పర్వతాలు



కొల్లాపూర్ : భూస్వామ్య దోపిడికి రాచరిక నిరంకుశ గడీలు బద్దలు కొట్టి గ్రామ స్వరాజాలను నిర్మించిన చరిత్ర ఎర్రజెండాది బీజేపీ దుష్ప్రచారాలను తిప్పి కొట్టండని సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. మంగళ వారం కొల్లాపూర్ మండలం కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతంగ పోరాటాల వారోత్సవాల సందర్భంగా బైకుర్యాలీ నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 10 నుండి 17 వరకు వీర తెలంగాణ సాయుధ రైతంగా పోరాట వారోత్సవాల్లో భాగంగా బైక్ యాత్రను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివవర్మ, మండల కమిటీ సభ్యులు ఎండి.సలీం, ఎం.భాస్కర్ నాయక్, కిరణ్ కుమార్, బాలపీరు, నాయకులు బంకల సతీష్, రాముడు, కార్తీక్, భాను, జె.సురేం దర్, ఎల్లయ్య, శివకుమార్, నరసింహ, రాజు పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తాలో సీఆర్.శర్మ చిత్రపటానికి పూలమాల వేసి అనం తరం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులుఅర్పించారు. కార్యక్ర మంలో రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ఎండి.ఫయాజ్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఆర్.ఇందిరా, సీపీఐ జిల్లా సమితి సభ్యులు బండి లక్ష్మీపతి, తుమ్మల శివుడు, జి.కురుమయ్య, కిరణ్ కుమార్, ఎండి.యూసఫ్, డి.వెంకట్ స్వామి, కే.సురేష్, కే.శివకృష్ణ, చందు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగులు నిరాహార దీక్షల

తిమ్మాజిపేట : గ్రామీణ తపాలా ఉద్యోగుల న్యాయ మైన డిమాం డ్లను తక్షణమే అమలు చేయాలని కోరుతూ హైదరాబాదులోని చీఫ్ పీఎం జీ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేపట్టా రు. ఈ దీక్షకు తిమ్మాజిపేట మండ లంలో ఉన్న తపాల ఉద్యోగులు మంగళవారం పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోపికృష్ణ మాట్లాడుతూ 8గంటల పని, పెన్షన్‌తో సహా అన్ని ప్రయోజనాలను మంజూరు చేయాలన్నారు. సీనియర్ జీడీఎస్ ఉద్యోగులకు 12, 24, 36ఏళ్ల సర్వీసుకు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చెయ్యాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రూప్ ఇన్సూరెన్స్ 5లక్షలకు పెంచి గ్రాట్యుటీ 5లక్షల కు పెంచాలన్నారు. కార్యక్రమంలో బీపీఎంలు రవీందర్, రవితేజ, చంద్రయ్య, ధనుంజయ, జగదీష్ పాల్గొన్నారు.



అధికారుల పర్యవేక్షణ కరువు..?

- నాలుగు కుటుంబాలతో సిలిండర్‌పై అధిక వసూలు
- ఉప్పునుంతల మండల పరిధిలోని రాయిచేడు గ్రామంలో..
- అధిక వసూలు చేస్తున్న గ్యాస్ ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలి : వినియోగదారులు



ఉప్పునుంతల : మండల పరిధిలోని రాయి చేడు గ్రామంలో జూన్ 13న భరత్ గ్యాస్ డెలివరీ ట్రాలీ ఆటో వద్ద వంటగ్యాస్ వినియోగానికి వివిధ కుటుంబాలకు సంబంధించిన ఇంజమూరి ఆంజనేయులు, తోళ్ల అంజి, లలిత, అలివేల వినియోగదారులు నలుగురు నాలుగు సిలిండర్లను తీసుకున్నారు. ఒక సిలిండర్ ధర రసీదు 1173 రూపాయలు ఉండగా వినియోగదారుల నుండి 1230 రూపాయలు ఫోన్ పే ద్వారా డెలివరీ బాయ్స్ సిలిండర్లు తీసుకున్న వినియోగదారుల నుండి వసూలు చేశారు. అంటే ఒక్క సిలిండర్ పై అదనంగా 57రూపాయలు వసూలు చేసినట్లు తెలుస్తావుంది. అదనంగా ఎందుకు వసూలు చేస్తున్నారని డెలివరీ బాయ్స్ ను అక్కడే ప్రశ్నించిన వినియోగ దారులు, పత్రిక విలేకరికి మితిమీరిన సమాధానం డెలివరీ బాయ్స్ ఇచ్చారు. వినియోగదారులు ఆందోళనకు గురయ్యారు. ఈ అధిక వసులపై సివిల్ సప్లై జిల్లా అధికారి దృష్టికి తీసుకపోయినా మూడు నెలలు గడుస్తున్న ఏమాత్రం స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అధికారుల పర్యవేక్షణ పూర్తిగా లోపించినట్లు తెలుస్తోంది. సివిల్ సప్లై అధికారులు మొద్దు నిద్ర వీడి సామాన్య ప్రజలకు వంటగ్యాస్ సరఫరాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వేడుకుంటున్నారు. ఈ విషయం పైన సంబంధిత అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి పూర్తి విచారణ జరిపించి గ్యాస్ ఏజెన్సీ పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా సిలిండర్ల పై ఎక్కువ ధర నిర్ణయించి సామాన్య పేద ప్రజలకు అధిక భారం అవుతుందని కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధరలు తగ్గించి సామాన్య ప్రజలకు తక్కువ ధరలో వంటగ్యాస్ అందుబాటులోకి తీసుకురావాలని వినియోగదారులు కోరుకుంటున్నారు. అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకుండా పోయిందన్నట్లు కొందరు భావిస్తున్నారు.

నిర్ధారణ రుజువైతే చర్యలు తీసుకుంటాం..

అధిక వసుళ్ళపై ఆధారాలు సేకరించి పత్రికలలో ప్రచురించారు. ఈ విషయంపై పూర్తి విచారణ చేస్తాం. అధిక వసూలు తీసుకున్నట్లు నిర్ధారణ రుజువైతే చర్యలు తీసుకుంటాం.

– డిస్టిక్ సివిల్ సప్లై అధికారి స్వామి కుమార్

రైతుల ఖాతాల్లో .. రుణమాఫీ డబ్బులు జమ చేయాలి

- తెలంగాణ రైతు సంఘం గద్వాల జిల్లా అధ్యక్షులు జీకే ఈదన్న



అలంపూర్ : జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న కెనరా బ్యాంకులో క్రాప్ లోన్ తీసుకున్న రైతులకు రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాలో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జీకే ఈదన్న డిమాండ్ చేశారు. మంగళవారం అలంపూర్ మండలంలోని లింగనవాయి గ్రామంలో రైతులతో కలిసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామంలోని కెనరా బ్యాంకులో క్రాప్ తీసుకున్న రైతులకు రుణమాఫీ డబ్బులు ఖాతాలో జమ కాలేదని అన్నారు. అధికారులను సంప్రదించగా కెనరా బ్యాంకు నిబంధన ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రైతుల లోన్ అకౌంట్లు మారుతాయని బ్యాంక్ అధికారులు వివరించారని అన్నారు. రైతుల లోన్ ఖాతాలు మారడం వల్ల టెక్నికల్ సమస్యతో రైతు ఖాతాలో రుణమాఫీ డబ్బులు జమ కాలడం లేదని అన్నారు. కెనరా బ్యాంక్ పరిధిలో 2018 లో ఇచ్చిన వివరాల ప్రకారం..1800 మంది రైతులు ఉన్నారని, వారి కొత్త లోను ఖాతాలో ప్రభుత్వం తక్షణం రుణమాఫీ డబ్బులను జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎల్ఐసీ మద్దిలేటి, నజీర్ అహ్మద్, కే. కృష్ణ, పీ.రమణ, సీ అచ్చన్న, జీ.కృష్ణ, అగ్గిమద్దిలేటి, చుట్టుమియ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద



గట్టు : అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ నర్మదా కోరారు. మంగళవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు.. గట్టు బస్టాండ్ ఆవరణలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని కోరారు.ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు , గృహలక్ష్మి , దళిత బంధు , బీసీ రుణాలు తదితర ప్రభుత్వ పథకాలన్నింటికీ రేషన్ కార్డ్ లింకు పెట్టడం జరిగిందన్నారు.దీంతో రావాల్సిన పథకాలను ఆగిపో తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, గృహలక్ష్మి పథకం రేషన్‌కార్డు తో సంబంధం లేకుండా ఇవ్వాలని తెలిపారు. రేషన్ షాపుల ద్వారా 14 రకాల సరుకులు ప్రజలకు అందిం చాలని, ప్రభుత్వం స్పందించి తక్షణమే కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాధమ్మ , సుజాత, అంజనమ్మ, కేశమ్మ , లక్ష్మి, జయమ్మ, బజారమ్మ తదితరులు పాల్గొన్నారు.

పనికి తగ్గ వేతనం ఇవ్వాలి

- ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు



గట్టు : పనికి తగ్గ వేతనం ఇవ్వాలని ఔట్‌సోర్సింగ్ కార్మికులు కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. మంగళవారం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ నల్లబ్యాడ్జీలతో పాఠశాల ఎదుట నిరసన తెలిపారు. టీఎస్‌డబ్ల్యూ ఆర్ఎస్ జూనియర్ గర్ల్స్ కాలేజ్ సిబ్బంది మాట్లాడుతూ గతకొన్ని సంవత్సరాల నుంచి పాఠశాలలోని ఔట్ సోర్సింగ్‌గా పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ మాత్రం కూడా గుర్తించకపోవడం బాధాకరమైందని అన్నారు. ఇప్పుడు మాకు పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈరన్న,సోమన్నసురేష్ ,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అరికట్టాలి

- అంగన్‌వాడీ సూపర్‌వైజర్



గట్టు : మండలంలోని మాచర్ల పరిధిలోని అంతంపల్లి గ్రామంలో మంగళవారం అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామ స్థాయి బాలల పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ18 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయాలని అన్నారు. బాల్యవివాహాలు చేయడం వల్ల రాబోయే రోజుల్లో వారికి వచ్చే అనర్థాలను వివరించారు. అంతేకాకుండా 18ఏళ్లు నిండిన తర్వాత వివా హం చేస్తే పుట్టబోయే బిడ్డ, తల్లి క్షేమంగా ఉంటారన్నారు. 14ఏళ్ల లోపు పిల్లల్ని పాఠశాలకు పంపించాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులుగౌడ్, పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపా ధ్యాయు లు, అంగన్వాడీ టీచర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

రేవల్లి : మంగళవారం సాయంత్రం దాదాపు 6 గంటల సమయంలో, గోపాల్ పేట్ బస్టాండ్ నుంచి ఏదుల రోడ్డు వైపు వెళ్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ నల్లబోతుల రామాంజనేయులుని విచారించగా ఈ ట్రాక్టర్ గోపాల్‌పేట్ గ్రామం, మండలానికి చెందిన మోడల్ యాదగిరిదని తెలిపారు. దీనికి సంబంధించి ఎటువంటి అనుమతులు లేవని తెలపగా, ఇసుక ట్రాక్టర్ ను గోపాల్ పెట్ మండల పోలీస్ స్టేషన్ కి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



అంగన్వాడీ టీచర్లను పర్మినెంట్ చేయాలి

- అంగన్వాడీ జిల్లా కార్యదర్శి ఎమెలమ్మ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ. నరసింహ



అలంపూర్ : అంగన్వాడీ టీచర్లను పర్మినెంట్ చేయాలని అంగన్వాడీ జిల్లా కార్యదర్శి ఎమెలమ్మ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ. నరసింహ డిమాండ్ చేశారు. మంగళవారం అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గ్రాట్యూవిటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ ను టీచర్లకు రూ.10 లక్షలు, అయాలకు రూ. 5 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ అలంపూర్ మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు రాష్ట్ర వ్యాప్తంగా 70 వేల మంది పనిచేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వారి సేవలను గుర్తించడం లేదని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రుణమాఫీ పూర్తి చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

బ్యాంకర్లు రైతు రుణ మాఫీని త్వరితగతిన పూర్తి చేసి జిల్లా ప్రజలకు, రైతులకు సహకరించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కాన్ఫరెన్సు సమావేశపు హాల్‌లో బ్యాంకర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో పంట రుణాల రెన్యూవల్‌లో వ్యవసాయ విస్తరణ అధికారులు బ్యాంకర్లకు సహకరించాలని అన్నారు. బ్యాంకుల వారీగా ప్రణాళికలు రూపొందించుకొని ఈ ఆర్థిక సంవత్సరం మెరుగు పరచాలని అన్నారు. పీఎం ఈ బీ వై, పీ ఎం జె బీ వై ఇన్సూరెన్స్ పథకాలు అర్హులందరికీ అందేలా బ్యాంకర్లు కృషి చేయాలన్నారు. పీ ఎం ఈ జి పి, పి ఎంఎఫ్ ఏం ఈ జె బీ వై రుణాలు త్వరగా మంజూరు చేయాలన్నారు. క్రాప్ లోన్లు రుణామాఫీ బ్యాంకుల వారీగా రైతులకు సమాచారం ఇచ్చిపూర్తి చేయాలనీ, రైతుల అకౌంట్ లలో అమౌంట్ వచ్చిందని, రెన్యూవల్ చేసేందుకు బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలన్నారు. . ప్రణాళిక బద్ధంగా రుణాలు చెల్లించేలా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చేనేత , ముద్ర రుణాలకు సంబంధించి లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. అయిల్ ఫాం తోటల పెంపకానికి సబ్సిడీ పోను రైతు వాటాను టర్మ్ లోను రుణాలుగా మార్చి ఇవ్వాల్సిందిగా బ్యాంకర్లను ఆదేశించారు. ఆర్బీఐ ఎల్డీఓ తేజ దీప్త బెహర మాట్లాడుతూ ఆర్బీఐ ఆదేశాల ప్రకారం.. 100 రోజు లు, 100 క్లెయిమ్స్ కు సంబంధించి బ్యాంకర్లు లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. బ్యాంకర్లలు ఈ కార్యక్రమం పై ఖాతాదారులకు అవగాహన కల్పించి త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు.నాబార్డు డీడీఎం షణ్ముఖ చారి మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెస్‌కు సంబంధించిన యూనిట్లకు దరఖాస్తు చేసుకొని ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ , వడ్డీ రాయితీ పొందాలని అన్నారు. ఈ సందర్భంగా వార్షిక ఆర్థిక ఋణ ప్రణాళిక 2023-24 సంవత్సరానికి సంబంధించి ఋణ ప్రణాళిక ఆవిష్కరించారు. అన్ని రంగాలకు రూ. 4675.39 కోట్ల రుణాలు లక్ష్యంగా ఉందని, ఇందులో వ్యవసాయ రుణాలకు రూ.3530.60 కోట్లు, ఎంఎస్ ఎం ఈకి రూ.474 .47 కోట్లు , ఇతర ప్రాధాన్యత గల రుణాలు రూ.153.50 కోట్లు, నాన్ ప్రయర్టి సెక్టార్ లకు రూ.516.82 కోట్లు జిల్లా లక్ష్యంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో నాబార్డ్ డీడీఎం షణ్ముఖ చారి, ఆర్ బీ ఐ తేజ దీప్తా బెహేర, ఎల్ డీ ఎం అయ్యప్ప రెడ్డి, డీ ఆర్ డీ ఏ ఉమాదేవి, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ , గోవిందయ్య, యాదగిరి, వెంకట్ లక్ష్మి, ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, ఏపీజీవీబీ తదితర బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.



అప్పుడు ఓట్లతో... ఇప్పుడు ప్రార్థనలతో గెలిపించారు

- ప్రజా యుద్ధంలో పోరాడలేక కోర్టుల చుట్టూ తిరుగుతున్న మాజీ మంత్రి
- డీకే అరుణ పాలనా వైఫల్యాల పాపమే నడిగడ్డకు శాపమై వెంటాడుతోంది
- నాన్‌లోకల్ నాయకుల ఆధిపత్యంతో కుంటుపడుతున్న అభివృద్ధి
- వచ్చే ఎన్నికల్లో ఇలాంటి నేతలకు తగిన బుద్ధిచెప్పాలి
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

హైకోర్టు తీర్పుపై స్టే విధించిన సుప్రీంకోర్టుతో గద్వాల జిల్లాలో బీఆర్ఎస్ శ్రేణుల సంబురాల్లో మునిగితేలారు. మంగళవారం గద్వాలలో 10వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే కు భరోసా నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. గద్వాల మండలం అనంతపురం నుంచి గద్వాల వరకు బైక్ ర్యాలీలో భాగంగా అక్కడక్కడ భారీ గజమాలలతో ఎమ్మెల్యేను సత్కరించారు. వీరపురం స్టేజి దగ్గర సర్పంచ్, మహిళలు ఎమ్మెల్యేకి వీరతిలకం దిద్దీ ఘన స్వాగతం పలికారు. గద్వాల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేకి కొన్నిరోజుల క్రితం హై కోర్టు అనహర్హత వేటు వేసిన విషయం తెలిసిందే. అయితే గద్వాల ఎమ్మెల్యే హైకోర్టు తీర్పు సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా సుప్రీంకోర్టు ఈ సోమవారం ఎమ్మెల్యేకి అనుకూలంగా స్టే ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోర్టు కేసు ముగించుకొని మొదటిసారి గద్వాల నియోజకవర్గానికి వస్తున్న సందర్భంగా కార్యకర్తలు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో వారు చేసిన అక్రమాలు నన్ను ఇబ్బంది పెట్టాలని దురుద్దేశం ఇలా అడ్డదారిలో కోర్టుకువెళ్లి నామీద అనర్హత వేటుకు కారణమయ్యారన్నారు. గతంలో వారెన్నో అక్రమాలు చేశారని, మూడుసార్లు ప్రజలు అవకాశం ఇస్తే అవకాశాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజలకు దూరమయ్యారని పేర్కొన్నారు. ఎంతమంది జీవితాలతో చెలగాపడం ఆడే బంగ్ల నాయకులు వాళ్లు చేసే అక్రమాలు చూడలేక ప్రజలు ఇవ్వాల ఓడించి నన్ను ప్రజాసంబద్ధంగా నన్ను ఎన్నుకుంటే ఓర్వలేకా వీరు ప్రజాక్షేత్రంలో ఎదుర్కొనే శక్తి లేకా వాళ్లకున్న రాజకీయాల పరిచయాలతో నన్ను ఇబ్బంది పెడుతున్నారన్నారు. అయినా భయపడను ప్రజలా మనిషిని ప్రజలా ఆశీస్సులు, దేవుని దీవెనలు ఉన్నత వరకు నన్ను ఎవరూ ఏమీ చేయలేరని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో 2018 మెజార్టీ కన్నా అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపిస్తారని నమ్మకం నాకుందన్నారు. 15 సంవత్సరాల కాలం బంగ్లా నాయకులను ఎన్నుకుంటే నియోజకవర్గం ఏమీ చేయలేదని, ప్రజల్ని ఇబ్బంది పెట్టడం తప్పా గద్వాలనీ ఏ విధంగా కూడా అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు. 60 సంవత్సరాల నుంచి పదవిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి ఏమి చేయలేదని ఇప్పుడేం చేస్తుందని ప్రశ్నించారు. బీజేపీ అయితే అన్నదమ్ముల్లా ఉన్నా.. మన మధ్య మత పిచ్చితో అల్లర్లకు కారణమయ్యే ప్రచారం చేస్తుందే తప్పా అభివృద్ధి కనిపించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలన్నీ బీజేపీ చేస్తుందని సిగ్గు లేకుండా ప్రచారం చేస్తున్నారన్నారు. అదే నిజమైతే పక్క రాష్ట్రాలలో బీజేపీ పాలన కొనసాగుతుంది అక్కడ తెలంగాణలో ఉన్న పథకాలు ఎందుకు లేవని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, బీసీ బందు, 24 గంటల కరెంటు తదితర పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రభుత్వం మరిన్ని పథకాలతో మరింత అభివృద్ధి చేసి చూపిస్తూ ముందుకెళుందని మాటిస్తున్న అని అన్నారు. మరోసారి సీఎం కేసీఆర్‌ని గద్వాల నియోజకవర్గంలో నన్ను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే స్వగృహం కు చేరుకున్నారు. ఆయన మాతృమూర్తి పూలు వేసి ఆశీర్వదించారు . ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి మంగళ హారతి తో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్, ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి, రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప,ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ , జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ విజయ్ ప్రతాప్ గౌడ్ విజయ్, రాజారెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్, ప్రభాకర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి, వెంకటేష్, కౌన్సిలర్స్ , సర్పంచులు ఎంపీటీసీ, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, రమేష్ నాయుడు, వెంకటేశ్వర్ రెడ్డి, చక్రధర్ రావు, వ్యవసాయ మార్కెట్ యార్డ్, ఆలయం, రైతు బంధు సమితి డైరెక్టర్స్ , గద్వాల టౌన్ అన్ని మండలాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, గద్వాల టౌన్ అన్ని పార్టీ యూత్ అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







ఊట వచన కవిత్వ సంపుటి గ్రంథావిష్కరణ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు రచించిన ఊట వచన కవిత్వ సంపుటి గ్రంథాన్ని మంగళవారం ఆవిష్కరించారు. పాలమూరు విశ్వవిద్యాలయం గద్వాల పీజీ కేంద్రంలో తెలుగు అధ్యాపకుడు డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు రచించిన ఊట వచనకవిత్వ సంపుటి ఆవిష్కర ణ సభ తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి క్యాంప్ ఆఫీస్ , మాసబ్ టాంక్, హైదరాబాద్‌లో డా. అగ్రహారం చందోజి అధ్యక్షతన సభ జరిగింది. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కే.వీ.రమణాచారి ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత అంకితోత్సవ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బీ.జే.రావు,ఆచార్య హేమవతి దంపతులకు అంకితం పొందారు. మంగళగిరి శ్రీనివాసులు ఒక వైపు విద్యా బోధన మరోక వైపు తెలుగు భాషా సాహిత్య రంగంలో రాణిస్తున్నాడని కే.వీ. రమణాచారి తెలిపారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బీ.జే.రావు మాట్లాడుతూ ఊట పుస్తకంలో మంచి కవిత్వం ఉన్నదని, ఇలాంటి పుస్తకం అంకితం తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఒక కవి వెలువరించిన పుస్తకం ఇతర భాషలలోకి అనువదించి దేశవ్యాప్తం చేయాలని ఆకాంక్షించారు. అందులో భాగంగా ఊట పుస్తకాన్ని హిందీ అనువాదం చేస్తామన్నారు. శ్రీనివాసులు మంచికవిగా రాణించాలని కోరారు. గుంత లక్ష్మణ్ జీ మాట్లాడుతూ కవిత్వం, సాహిత్యం అనేది సమాజాన్ని చైతన్యం చేస్తుందని పేర్కొన్నారు. మంగళగిరి శ్రీనివాసులు తెలుగు అధ్యాపకుడిగా, పరిశోధకుడిగా ఆదర్శప్రాయంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. డాక్టరు అగ్రహారం చందోజి అధ్యక్షోపన్యాసం చేస్తూ మంగళగిరి శ్రీనివాసులు తెలంగాణ సారస్వత పరిషత్ తెలుగు భాషా సాహిత్య సేవ అను అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారని పేర్కొన్నారు. శ్రీనివాసులు మాట్లాడుతూ ఊట పుస్తకం నా భావాల రూపంలో వెలువడిన కవితలని అవి సమాజానికి స్ఫూర్తిదాయకంగా ఉంటాయని అన్నారు. పుస్తక సమీక్షలుగా గంటా మనోహర్ రెడ్డి , మురారికార్ ప్రశాంత్ జీ, సంతోష్ జీ, మహేందర్ జీ , శివరాం బాబాజీ, బాలాజీ,మురళీధర్ ,పీ.బడే సాబ్ ,తెలుగు భాష చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన మాజీ ఎమ్మెల్యే గట్టు బీముడు, కుటుంబ సభ్యులు



గట్టు : హైదరాబాద్ గాంధీ భవనంలో మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు, సతీమణి భువనేశ్వరి కుమారులు , గట్టు జెడ్పీటీసీ బస్ శ్యామల హనుమంత నాయుడు సోదరుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడిని శాలువాతో సన్మానించారు.

భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

గట్టు :సెప్టెంబర్ 17 న సాయంత్రం 5 గంటలకు దాదాపు 10 లక్షల మందితో తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ విజయభేరి భారీ బహిరంగ సభను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాష కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బహిరంగ సభకు ముఖ్య అతిథు లుగా భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ , జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, భారత యువజన కాంగ్రెస్, భారత జాతీయ విద్యార్థి యూనియన్ చైర్ పర్సన్ రాహుల్ గాంధీ , జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకు రాలు ప్రియాంక గాంధీ,అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే , టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ ముఖ్య నాయకులు విచ్చేయుచున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నడూ జరగని ఈ భారీ బహిరంగ సభకు జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం నుంచి భారీ ఎత్తున ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలోని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌస్ , కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు విధిగా చేయించుకోవాలి

- మహిళా ఆరోగ్య వైద్యులు రజియాబేగం

ఉండవల్లి : మహిళలు విధిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని మానవపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రజియా బేగం అన్నారు. మంగళవారం ఆరోగ్య మహిళ కేంద్రం ద్వారా మహిళలకు ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.78 మందికి పరీక్షలు నిర్వహించగా ఆరోగ్య పోషణ పరిశుభ్రత రక్త పరీక్షలు వంటివి చేపట్టారు. మహిళలు ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, దీంతో మహిళలకు ప్రత్యేకంగా ఆరోగ్య పరీక్షలు చికిత్సలు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ,సత్యనారాయణ, చంద్రన్న ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అరాచకాలను భరించలేకే కాంగ్రెస్‌లో చేరిక

- మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి కృష్ణారావు

పెద్దకొత్తపల్లి : బీఆర్ఎస్ ఎమ్మెల్యే, నాయకుల నుంచి కార్యకర్తల వరకు నియోజకవర్గంలోని గ్రామాల్లో అరాచకాలను, భూ కబ్జాలను చేస్తూ అభం, శుభం తెలియని వారిపై పోలీస్ కేసులు నమోదు చేస్తూ గ్రామాలలోని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారి బాధలు భరించలేక కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మాజీ మంత్రి , సీనియర్ నాయకులు జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం మండలంలోని సాతాపూర్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ నారాయణరావు, మాజీ సర్పంచ్ సత్యనారాయణతో పాటు 30 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రి , నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఆయన సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, సర్పంచ్ పద్మమ్మ, సీనియర్ నాయకులు గోపాల్ రావు, శివరావు, ఎంపీటీసీ వెంకటయ్య, అర్జున్ మల్లేష్, రాజు, తిరుపతయ్య ,కురుమయ్య, రాముడు ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటర్ జాబితాను తయారు చేయాలి

• అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్



నారాయణపేటటౌన్ : ఓటర్ జాబితాను పూర్తిస్థాయిలో పరిశీలించి పకడ్బందీగా ఓటర్ జాబితాను తయారు చేయాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. మంగళవారం మక్తల్ ఈఆర్వో కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ నమోదు దరఖాస్తులను పరిశీలించారు. కొత్తగా ఎన్ని ఓటర్లు నమోదు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు. ఇంకా మార్పులు, చేర్పులుంటే వాటిని పరిశీలించి పూర్తిస్థాయిలో నివేదిక పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, ఫైర్ సేఫ్టీ, పోలీస్ సిబ్బంది హాజరు రిజిస్టర్, ఎన్నికల నిబంధనల ప్రకారం కలెక్టర్ తనిఖీ చేశారు. నెల వారి సాధారణ తనిఖీల్లో భాగంగా తనిఖీ నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీల్లో కలెక్టర్‌తో పాటు ఆర్డీఓ రాంచందర్, తహసీల్దార్ రాణా ప్రతాప్ , అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రజలకు అందుబాటులో కార్యాలయాలు

• ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి





నారాయణపేట టౌన్ : ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో పంచాయతీరాజ్ ఉప కార్యనిర్వాహక అభియంత కార్యాలయం విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్, నారాయణపేట సబ్ డివిజన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ప్రజలకు అందుబాటులో ఉండేలాప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాలలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసిందని ఇందులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో పంచాయతీరాజ్ ఉప కార్యనిర్వాహక అభియంత కార్యాలయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ కే.వనజ ఆంజనేయులు గౌడ్, ఈఈ రషీద్, డిప్యూటీ ఈఈ బెనహర్, బాబురావు, విజయ్ భాస్కర్, నర్సింగరావు, జెడ్పీటీసీ అంజలి రాములు ముదిరాజ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : పీఆర్టీయూ



ఊట్కూర్ : ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్న ఒకే ఒక సంఘం పీఆర్టీయూ అని ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉట్కూర్ మండల శాఖ జిల్లా గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుల ఆధ్వర్యంలో మండలంలోని , ఉట్కూర్, కొల్లూరు , పెద్దపొర్ల, చిన్న పొర్ల, ఎడవెల్లి, బిజ్వార్ ,అవసలోనిపల్లి, పెద్ద జట్రం గ్రామాల్లోని పాఠశా లలను సందర్శించి ఉపాధ్యాయ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల శ్రేయస్సే పీఆర్టీయూ ప్రధాన ఎజెండా, ఇందులో భాగంగాపీఆర్టీయూ కృషితో అనేక జీఓ లు తీసుకొచ్చి ఉపాధ్యాయుల వైపు నిలబడిన సంఘం పీఆర్టీయూ అన్నారు. అలాగే ప్రస్తుతం కోర్టు కేసుల కారణంగా పదోన్నతులు, బదిలీలు ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం చేపట్టడం శుభపరిణామం అన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన అన్నిరకాల పెండింగ్ బిల్లులు, మధ్యంతర భృతి, పీఆర్సీ, కమిషన్ ఏర్పాటు పై కూడా ప్రభుత్వంపై ఎప్పటికప్పుడు ఒత్తిడి తెచ్చేలా పీఆర్టీయూ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అనిల్, ఆనంద్ ఫజల్ హైమద్ సలాం, సత్యపాల్ , ఆనంద్ కుమార్, గోవర్ధన్ , కృష్ణ, సునంద, భ్రమరాంబ , శ్రీవిద్య అనిత, చంద్రకళ, శశిరేఖ, ప్రేమకుమారి, రత్నయ్య, అనిల్, రాయల్ హెన్నా, కృష్ణమ్మ కల్పన,ఫిరోజ్ ,శ్రీనివాస్, అనిత, మంజుల , నరసమ్మ తది తరులు పాల్గొన్నారు.

20వేల పోస్టుల భర్తీకి.. నోటిఫికేషన్ విడుదల చేయాలి

• తెలంగాణ విద్యా వంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్‌గౌడ్

ఊట్కూర్ : తెలంగాణ ప్రభుత్వం పెంచిన డీఎస్సీ అభ్యర్థుల పరీక్ష ఫీజును రూ .వెయ్యి నుంచి తక్షణమే రెండు వందలకు తగ్గించి ఖాళీగా ఉన్న 20వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఉపాధ్యాయ అభ్యర్థులపై పాఠశాల విద్యాశాఖ పెనుభారం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ రెండొందలున్న దరఖాస్తు ఫీజును రూ. వెయ్యికి పెంచడ మంటే ఒక్కో దరఖాస్తు వెంబడి ఏకంగా నాలుగు రెట్లు పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దరఖాస్తు ఫీజులతోనే ఉద్యోగం సంపాదించిన అభ్యర్థులకు ఏడాది కాలంగా జీత భత్యాలు చెల్లించవచ్చని ఎద్దేవాచేశారు. దీనికి తోడు రాష్ట్రంలో 20వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 5వేల పైచిలుకు భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడం సరికాదన్నారు. తక్షణమే పెంచిన దరఖాస్తు ఫీజును తగ్గించి , ఖాళీగా ఉన్న 20వేల ఉపాధ్యాయ పోస్టులకు పూర్తిస్థాయిలో నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎస్.తిరుపతి, రాజా గౌడ్ , సప్పటి చిన్న నరసింహ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడిని పరామర్శించిన ఎంపీపీ

పెద్దకొత్తపల్లి : మండలంలోని వెన్నెల గ్రామానికి చెందిన లింగస్వామి అనే వ్యక్తి ఆడక ఇబ్బంది పడుతూ నాగర్ కర్నూల్ లోని జయకృష్ణ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిన ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మంగళవారం ఆస్పత్రికి వెళ్లి బాధితుడు లింగస్వామిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం డాక్టర్ అడిగి లింగస్వామి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్‌కు సూచించారు. ఆయన వెంబడి మంతటి సర్పంచ్ నాగన్న, జంగం పెద్ద రాజు, వంగూరి రామకృష్ణ, వడ్డే మల్లేష్ తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ ధమనకాండను ఖండించండి

• అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జీ.వెంకట్రామరెడ్డి

నారాయణపేటటౌన్ : అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మెలో ఉంటే రాష్ట్ర ప్రభుత్వం మూసీ ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలపై దాడి చేయడం, అంగన్‌వాడీ కేంద్రం తాళాలు పగలగొట్టడం హేయమైనా చర్య అని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జీ.వెంకట్రామరెడ్డి , సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్ విమర్శించారు. ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు ప్రయోగించిన, ధమనకాండకు పాల్పడిన అంగన్వాడీలు సమ్మె నుంచి వెనక్కి తగ్గేదే లేదని, ప్రభుత్వం అంగన్వాడీల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, అందుకు చర్చలకు ప్రభుత్వం దిగి రావాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళం పగలకొడితే ప్రభుత్వం తనంటతాను తల పగలగొట్టినట్లేనని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్‌వాడీల వేతనాలను రూ. 26వేలకు పెంచాలని , అంగన్వాడీ లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలను 60 సంవత్సరాల తర్వాత రిటైర్మెంట్ చేయాలని, రిటైర్మెంట్ తర్వాత అంగన్వాడీలకు రూ.10 లక్షలు, ఆయాలకు రూ.5 లక్షలు బెనిఫిట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. బంగారు తెలంగాణలో రిటైర్మెంట్ అయిన అంగన్వాడీలకు ఆసరా పింఛన్లు వర్తింపచేస్తామనడం అవమానించడమేనని విమర్శించారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో రెండోరోజు జరిగిన ధర్నాలో యూనియన్ నాయకులు హారిక, పద్మ, శారద, సువర్ణ, అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.





అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలి..

రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు సమ్మె మంగళవారం కొనసాగించారు. ఈ సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సీఐటీయూ మండల కార్యదర్శి జోషి మద్దతు తెలిపి మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని,పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. న్యాయమైన సమస్యల పట్ల అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పరిష్కరించాల్సింది పోయి సమ్మెను విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ అధికారులు అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి అంగన్వాడీల న్యాయమైన కోరికలను పరిష్కరించాలన్నారు. లేనిచో ఈ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రజా సంఘాలని కలుపుకొని పెద్ద ఎత్తున ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాద, వసంత బాయి, నాగజ్యోతి, అమరావతి, సంతోష, స్వరాజ్యలక్ష్మి, అమృత, ఆయాలు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని ధర్నా

ధన్వాడ : పెండింగ్ బిల్లులు చెల్లించాలని ధర్నా తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా. నారాయణపేట, సెప్టెంబర్ నారాయణపేట జిల్లా ధన్వాడ మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ర్యాలీ గా వెళ్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నారాయణపేట జిల్లా కార్యవర్గ సభ్యులు పీ. వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్నం భోజనం కార్మికు లకు సకాలంలో బిల్లులను చెల్లించాలని కోరారు. మధ్యాహ్నం భోజనాల బిల్లు లు సక్రమంగా చెల్లించకపోవడంతో అప్పులు చేసి పాఠశాలలో విద్యార్థులకు భోజనం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వం కోడిగుడ్లు కూడా పెట్టలేని పరిస్థితి దాపురించిందని విమర్శించారు.దాదాపు పది నెలలకు సంబంధించిన మధ్యాహ్న భోజన బిల్లులు నేటికీ రాలేదన్నారు.



పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యా లయం ఎదుట బైఠాయిస్తామని హెచ్చరించారు. అనంతరం పలు డిమా ండ్లతో కూడిన వినతి పత్రాన్ని నాయబ్ తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మధ్యాహ్న భోజన కార్మికులు లక్ష్మి , సాయమ్మ ,దేవమ్మ, అనంతమ్మ రాధమ్మ పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



నర్వ : నారాయణ పేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఆటల పోటీలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.కబడ్డీ, వాలీబాల్ పోటీలను ప్రజాప్రతినిధులు వైస్ ఎంపీపీ వీణావతి, అధికారులు, ఉపాధ్యాయులు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్ రఫీక్, జెడ్పీహెచ్.ఎస్ నర్వ హెచ్ఎం రాజేష్, ఎస్ఎంసీ సభ్యులు మధుబాబు, పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం

నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలో మంగళవారం విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో తలెత్తుతున్న సమస్యలను వివరించారు. సీనియారిటీ లిస్టు తయారీలో, స్పెషల్ కేటగిరి, స్పౌజ్ కేటగిరిలో దొర్లిన తప్పులను సరిచేయాలని, స్పెషల్ కేటగిరి విషయంలో తాజా సర్టిఫికెట్లను మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. స్పౌజు వినియోగం విషయంలో గతంలో స్పౌజు ఉపయోగించుకున్న వారి వివరాలను పరిశీలించి తగు చర్యలు తీసుకో వాలన్నారు. ప్రమోషన్లకు నాటు విల్లింగ్స్ సంబంధి ంచిన వివరణ ఇవ్వాలని కోరారు. ఎన్నో సంవత్స రాలుగా బదిలీలకు ప్రమోషన్లకు ఎదురు చూస్తున్న అర్హులైన ఉపాధ్యాయులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు. సమావేశంలో టీపీటీఎఫ్ నారాయ ణపేట జిల్లాఅధ్యక్షులు దేవేంద్రప్ప, ప్రధానకార్యదర్శి రెడ్డప్ప, ఉపాధ్యాయసంఘాల నాయకులు పాల్గొన్నారు.



నాయీ బ్రాహ్మణులకు ప్రాధాన్యత కల్పించాలి





ఊట్కూర్ : నాయీ బ్రాహ్మణులకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని నాయీ బ్రాహ్మణుల సంఘం మండల అధ్యక్షులు తారా కృష్ణ ప్రధాన కార్యదర్శి పొర్ల వెంకటేష్ కోరారు.మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నాయీ బ్రహ్మణుల వచ్చిన తెలంగాణ బీసీ చైర్మన్ కృష్ణ మోహన్ అలాగే బీసీ జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య తిరుమల తిరుపతి దేవస్థానం మెంబర్ యానదయ్యని కలిసి కోరడం జరిగిందని వారు తెలిపారు. నాయీ బ్రాహ్మణుల చేతివృత్తి ఇతర కులాలు చేయకూడదనే జీవోని తీసుకురావాలని కోరారు. వెనుకబడిన నాయీ బ్రాహ్మణులకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇవ్వాలని, 50 సంవత్సరాల పై పడ్డ వారికి పింఛన్ ఇవ్వాలని , బీసీ బంధు లక్ష రూపాయలు అందరికీ అందజేయాలని కోరారు.

హైదరాబాద్‌కు తరలిన నాయీబ్రాహ్మణులు

హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో మంగళవారం జరిగే నాయీ బ్రాహ్మణ ఆత్మగౌరవ మహాసభకు మండల అధ్యక్షులు తారక కృష్ణ, ప్రధాన కార్యదర్శి పొర్ల వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనంలో మండలంలోని నాయీ బ్రాహ్మణులు బయలుదేరారు.

అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

• సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. దశరథం



పెద్దకొత్తపల్లి: గ్రామాల్లో పనిచేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. దశరథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ లో చేపట్టిన అంగన్వాడీ వర్కర్ల నిరవధిక సమ్మె రెండో రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించడంతో పాటు నెలకు రూ. రూ.26 వేల వేతనాన్ని ఇవ్వాలని, వారికి పని భారం తగ్గించాలని తదితర సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు సాయి లీల, కార్యదర్శి నిర్మల, అంగన్‌వాడీ వర్కర్లు జ్యోతి, సులోచన, కృష్ణవేణి అలివేల ,నిర్మల అలివేల, గీత, మాధవి ,చంద్రకళ , భారతి, జ్యోతి, విద్యావతి, లక్ష్మీ ,ఆదిలక్ష్మి అంజనమ్మ,ఖాజాబీ,ఆయాబ పాల్గొన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన జాయింట్ డైరెక్టర్



ఊట్కూర్ : మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ లిప్రసి అధికారి డాక్టర్ జాన్ బాబు సందర్శించారు. ఈ సందర్భంగా వ్యాధి గ్రస్తుల గుర్తింపు అందిస్తున్న చికిత్సకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు . అనంతరం వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది , ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

పెద్దకొత్తపల్లి : మండలంలోని దేవుని తిరుమలపురం గ్రామంలో ఈ నెల 06-09-2023 కమ్మరి వెంకటస్వామి మృతి చెందాడు. ఈ విషయం తెలిసినా మాజీ మంత్రి, నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జూపల్లి కృష్ణారావు, ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ బాధిత కుటుంబానికి రూ.10,000లను అందజేయాలని గ్రామ సర్పంచ్ వీ. సత్యానికి తెలుపగా.. ఆయన ఆదేశాల మేరకు.. మంగళవారం కమ్మరి వెంకటస్వామి భార్యకు అందజేశాడు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్డెమోని శ్రీనివాస్ , మాజీ ఎంపీటీసీ బద్యా నాయక్, అలాగే స్థానికులు, పిల్లి చిన్నయ్య, గడ్డం వెంకటస్వామి, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు అరెస్టుపై టీడీపీ నాయకుల నిరసన

తెలకపల్లి : బాబు అరెస్టుకు నిరసనగా మంగళవారం మండల కేంద్రంలో టీడీపీ నాయకులు నిరసన చేశారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి పోనుగుటి శ్రీపతిరావు, మండల అధ్యక్షులు తుమ్మ కురుమయ్య, మైనార్టీ సెల్ కార్యదర్శి రియాజ్ పాషా, పార్లమెంట్ కార్యదర్శి జాఫర్, బిజినపల్లి మండల తెలుగు యువత అధ్యక్షులు సుల్తాన్ జి, తుమ్మ నరసింహ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

కోడేరు : మండల పరిధిలోని తీగలపల్లి గ్రామానికి చెందిన గోపాల సుజాత అనే మహిళ హార్ట్ ప్రాబ్లమ్ తో సోమవారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంగళవారం మృతురాలి కుటుంబానికి నివాళులర్పించి పరామర్శించారు.అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు.

బాధితుడికి ఆర్థిక సహాయం

మదనాపురం : పట్టణ కేంద్రానికి చెందిన పోటో గ్రాఫర్ మ్యాతర్ల తిరుపతయ్య గత నెలలో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో బ్రెయిన్ సర్జరీ చేసుకున్నారు.విషయం తెలుసుకున్న తోటి ఫొటో,వీడియో గ్రాఫర్లు తిరుపతయ్యను మంగళవారం పరామర్శించి చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 12,500రూపాయలను ఆర్థిక సహాయం అంది ంచింది .కార్యక్ర మంలో పోటో అసోసియేషన్ అధ్యక్షుడు అంజన్ కుమార్ గౌడ్, అధ్యక్షులు గోపాల్,కోశాధికారి వంశీ,శ్రీను సభ్యులు రాజు,అజ్జకొలు అంజి, మహేష్ ,శ్రీను, అల్లావుద్దీన్,తిర్మలాయపల్లె రాములు,కర్నూల్ శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాలలో రాఘవేందర్ రెడ్డి..

వెల్దండ : మండల పరిధిలోని కొత్ర గ్రామంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాల కులస్తుల నూతన పోచమ్మ విగ్రహ ప్రతిష్టలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్సీ కులస్తుల బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లమ్మ బోనాలు

పదర : మండల కేంద్రంలోని మంగళవారం ఎల్లమ్మ దేవాలయం ధర్మకర్త రామలింగ యాదవ్, సర్పంచ్ నల్ల పోతుల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలు, నాయకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యుదీకరణ పనులు ప్రారంభం..



రేవల్లి : మంత్రి నిరంజన్ రెడ్డి గారి చొరవతో- ఆర్ఎన్ఆర్ సెంటర్ లలో విద్యుదీకరణ పనులు ప్రారంభం చేశారని బండరాయిపాకుల మరియు కొంకలపల్లి ప్రజలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి "పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం" లో భాగంగా చాలా గ్రామాలు ముంపునకు గురి అయ్యాయి. అందులో రేవల్లి మండలానికి సంబంధించిన నాలుగు గ్రామాలు ఉన్నాయి. అందులో పూర్తిగా మునిగిపోయినవి బండరాయిపాకుల మరియు కొంకలపల్లి గ్రామాలు. గోరిదేవి పల్లి మరియు నాగపూర్ గ్రామాల వ్యవసాయ భూములు మాత్రమే ముంపునకు గురి అయ్యాయి అని సమాచారం. ముంపునకు గురైన భూములకు రాష్ట్ర ప్రభుత్వం అంచనా కట్టి, నష్టపరిహారం కూడా ప్రకటించిందన్నారు. అదేవిధంగా ఇళ్లను కోల్పోయిన బండరాయిపాకుల మరియు కొంకలపల్లి గ్రామస్తులకు రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్ కింద పునరావాసాన్ని కూడా ఏర్పాటు చేసింది. గత మూడు సంవత్సరముల నుండి ఈ ఆర్ఎన్ఆర్ సెంటర్లలో విద్యుదీకరణ పనులు మాత్రం జరగలేదన్నారు. దీనికి కారణం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వాళ్ళు కరెంట్ డిపార్ట్మెంట్ వారికి చెల్లించాల్సిన డబ్బు చెల్లించకపోవడం అని తెలిసిన విషయమే. దీని విషయమై ఆయా గ్రామాల సర్పంచులు మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడం వలన, మంత్రి తన యొక్క సమయాన్ని వెచ్చించి చొరవ చూపడంతో, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వాళ్ళు కరెంట్ డిపార్ట్మెంట్ వాళ్లకి డబ్బులు చెల్లించారు. కరెంటు డిపార్ట్మెంట్ వాళ్లకి డబ్బులు చేరడంతో వనపర్తి జిల్లా విద్యుత్ అధికారి నాగేంద్ర కుమార్ ,వనపర్తి జిల్లా డివిజనల్ అధికారి నరేంద్ర కుమార్ , రేవల్లి మండల విద్యుత్ అధికారి అయిన శ్రీశైలం గారిని పిలిపించి బండరాయిపాకుల మరియు కొంకలపల్లి ఆర్ఆర్ సెంటర్ల విద్యుదీకరణ పనులు ప్రారంభించమని ఆదేశాలు జారీ చేశారు.

మొండి బకాయిలను సక్రమంగా వసూలు చేయాలి: కలెక్టర్



వనపర్తి : స్వయం సహాయక సంఘాలలో రుణాలు తీసుకున్న వారి నుండి మొండి బకాయిలు లేకుండా సక్రమంగా తిరిగి చెల్లింపులు జరగాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. మంగళవారం తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, సెర్ప్, మెప్మా సిబ్బందితో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు అంశాల పై సూచనలు చేశారు. బ్యాంక్ లింకేజి రుణాలు తక్కువ గా ఉన్న మండలాలు పానగల్ పెద్దమందడి, వీపనగండ్ల, పెబ్బేరు, గోపాలపేట మండల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. మొండి బకాయిలు ఉన్న వారి నుండి రుణాలు తిరిగి చెల్లించి వారం రోజుల్లో 2 శాతం ఉన్న బకాయిలను 1శాతానికి తగ్గించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలు క్రొత్త ఆలోచనలతో ఉపాధి పొందే విధంగా దృష్టి పెట్టాలని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా స్వీప్ యాక్టివిటీ లు నిర్వహించాలని, ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చూడాలన్నారు. ముగ్గుల పోటీలు సైతం స్వీప్ యాక్టివిటీ కింద నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయాల్సిందిగా సూచించారు. జ్యోతిబా పూలే చెప్పిన ప్రకారముగా ప్రతి ఇంటిలో ఒక మహిళ చెబితే అందరికీ చెప్పినట్టుగా అవుతుందని ఉదహరించారు. సెప్టెంబర్ 16వ తేదీన రాష్ట్ర ముఖ్య మంత్రి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించనున్నారు. బస్సు వసతి, భోజనవసతి కల్పించాలని మండల అభివృద్ధి అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ఈ సమావేశంలో నర్సింహులు, డి.పి. ఒ సురేష్, మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహా రెడ్డి, ఎంపిడిఒ లు, సి.సి లు, ఆర్.పి.యం. లు పాల్గొన్నారు.

ప్రయత్న లోపమే నిజమైన ఓటమి

- కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ విద్యారాణి

నవతెలంగాణ - బిజినేపల్లి

గమ్యాన్ని చేరుకునేందుకు ప్రతి ఒక్కరూ మొదటి ప్రయత్నంలోనే సాధించాలని భావించడం జరుగుతుందని విజయం సాధించిన వారే కాకుండా ఓటమి చెందిన వారు కూడా లోపాలను సరి చేసుకొని ప్రయత్నం చేసుకుంటూ ముందుకు వెళ్తే విజయం సాధించడం జరుగుతుందని విజయ సాధనకు ప్రయత్నం చేయకపోవడమే ఓటమి అని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ విద్యా రాణి వివరించారు మంగళవారం విద్యార్థులకు నైపుణ్యం పెంచేందుకు శిక్షకులచే అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గురువు విద్యార్థులు తమకంటే ఉన్నత స్థానంలో ఉంటే ఎంతో సంతోషిస్తారని విద్యార్థులకు లక్ష్యాలను ఎలా అధిగమించాలో వివరించేందుకే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం శిక్షకులు ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ ట్రైనర్, మాజీ డిప్యూటీ ఢిల్లీ స్పెషల్ పోలీస్, మాజీ ఆర్మీ కెప్టెన్ కె.అమర నారాయణ చౌదరి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం కృష్ణయ్య,డాక్టర్ నాగరాజు,డాక్టర్ సుష్మ, శివ, రామకృష్ణ,స్వప్న, రాధాకుమారి, నాగలింగం, రవి కుమార్, రమేష్, కృష్ణతేజ, హమీద్, మనోజ్ కుమార్, యాదగిరి మరియు అధ్యాపకేతర బృందం జి.యాదగిరి, బాలస్వామి,కుర్మయ్య, అక్బర్, గణేష్, నాగేష్ పాల్గొన్నారు.

'డీఎస్సీలో ఉపాధ్యాయ పోస్టులు పెంచాలి'

నవ తెలంగాణ -కందనూలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ లో చాలా తక్కువ పోస్టులు ఉన్నాయని, పోస్టులు పెంచాలని కోరుతూ మంగళవారం నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నిరుద్యోగ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కుంభం రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుంచి ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ వెయ్యకుండా నిర్లక్ష్యం చేస్తే నిరుద్యోగులు అందరూ ఏకమై డీఎస్సీ నోటిఫికేషన్ వెయ్యాలని పోరాటాలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 5089 ఉపాధ్యాయ పోస్టులతో డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసింది. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు 13,500 పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తామని అసెంబ్లీ లో కేసీఆర్ ప్రకటించారని, కానీ ఇటీవల ప్రకటించిన డీఎస్సీలో కేవలం 5,089 పోస్టులకు మాత్రమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారని రామకృష్ణ గౌడ్ ఆరోపించారు. ఇటీవల ప్రకటించిన డీఎస్సీ నోటిఫికేషన్ చూసి నిరుద్యోగులు తీవ్ర నిరాశ చెందుతున్నారని ఆరోపించారు.ఈ సమావేశంలో నిరుద్యోగ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు కొత్త సంజయ్ ,ప్రతాపరెడ్డి ,సురేష్ శిరీష ,మహాలక్ష్మి, పుష్ప ,పావని ,కృష్ణవేణి, ఇంద్రయ్య ,గోవర్ధన్, రామస్వామి, శ్రీకాంత్ ,హరీష్, వెంకటేష్ ,రమేష్, రాము, రామకృష్ణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ కోసం పాలకులపై ఒత్తిడి తీసుకురావాలి '

నవ తెలంగాణ- కందనూలు

ఈనెల 18 నుంచి 22 వరకు జరుగు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలలోనే ఎస్సీల రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదింప చేయాలని, బిజెపి నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నాగర్ కర్నూల్ జిల్లా పాత కలెక్టర్ కార్యాలయం ఎదుట,ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. నాగర్ కర్నూలు జిల్లా పాత కలెక్టర్ కార్యాలయం ఎదుట, ఎంఎస్పి జిల్లా కో కన్వీనర్ కరిగళ్ల దశరథ మాదిగ, ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్ సొట కాశీ%శీ% మాదిగ అధ్యక్షతన జరిగిన ప్రారంభ రిలే నిరాహారదీక్షల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జ్ బకరం శ్రీనివాస్ మాదిగ దీక్షలను ప్రారంభించి మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ బిల్లును ఈనెల 18 నుండి 22 వరకు జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలలోనే చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాలకులతో పాటు ప్రతిపక్షాలు కూడా ఎస్సీ వర్గీకరణ కోసం పాలకులపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు.ఈ దీక్ష లో ఎమ్మెస్పీ మండల ఇంచార్జి నాగయ్య, నాయకులు వెంకటయ్య, మంగి చంటి, తరుణ్, రామ్, శేఖర్, మహేష్, జనార్దన్, వరుణ్, నిశాంత్, శ్రీకాంత్, శ్రీ రామ్, ఆనంద్, కార్తీక్, బాలస్వామి, రాములు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజెపి, కాంగ్రెస్ పార్టీల దిష్టి బొమ్మల దహనం

నకందనూలు : ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ భవన్ నుండి అంబేద్కర్ చౌరస్తా దగ్గరికి ర్యాలీగా వెళ్లి భారీ ఎత్తున బి ఆర్ ఎస్ బిజెపి కాంగ్రెస్ పార్టీల దిష్టి బొమ్మల దహనం చేయడం జరిగింది. ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి మహరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 93శాతం ప్రజలు బీసీ,ఎస్సీ,ఎస్టీలు ఉండగా 7 శాతం లేని అగ్రకులాలు.బిఆర్ఎస్ బీజేపీ , కాంగ్రెస్ టీజేఎస్ ,సీపీఐ, వైఎస్సార్సీపీ పార్టీ లకు నాయకత్వం వహించడ మేమిటి? ఇది పూర్తిగా సామాజిక న్యాయ సూత్రానికి,భారత రాజ్యాంగ సమానత్వ భావనకి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంలి. అందుకే ఈ ఏడు అగ్రకుల పార్టీల వైఖరిని ధర్మసమాజ్ పార్టీ తీవ్రంగా నిరసిస్తుంది. 7 అగ్రకుల పార్టీల ముందు ధర్మా సమాజ్ పార్టీ ఏడు డిమాండ్లతో 15-08-2023 న వారికి లేఖలు రాయడంతో పాటు బహిరంగ ప్రకటన చేసి 15 రోజులు గడువు ఇవ్వడం జరిగింది. ఇచ్చిన గడువు ముగిసింది కానీ ఇప్పటివరకు అగ్రకుల పార్టీల నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో ధర్మా సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఏడు పార్టీల వైఖరిని నిరసిస్తూ భారీ పోరాటానికి సిద్ధమయింది. ఈ పార్టీల తీర్పు నిరసనగా ధర్మ సమాజ పార్టీ అన్ని జిల్లా కేంద్రాల్లో, నియోజకవర్గ కేంద్రాల్లో, మండల కేంద్రాల్లో భారీ ధర్నాలకు పార్టీల దిష్టిబొమ్మల దహనానికి పిలుపునివ్వడం జరిగింది. 90% బిసి ఎస్సి ఎస్టీ లకు ద్రోహం చేస్తూ సామాజిక అన్యాయం చేస్తున్న టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ల దుష్ట రాజకీయాలను ఎండగడామన్నారు. నిరసన ధర్నాలు, దిష్టి బొమ్మల దహనమే కాకుండా ఈ పార్టీలన్నింటినీ ప్రజల్లో తిరగనివ్వమన్నారు. క్యాబినెట్ అంతా 93శాతం అణగారిన బీసీ,ఎస్సీ, ఎస్టీలకు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ మండలాల బాధ్యులు కొప్పు సురేష్ మహారాజ్, విజయ్ మహారాజ్, భీమావు మహారాజ్, రమేష్ మహారాజ్, భాస్కర్ మహారాజ్, మొగులాన్ మహారాజ్, బాలయ్య మహారాజ్, సాయి మహారాజ్, కురుమయ్య మహారాజ్, మధు మహారాజ్ డిఎస్పి కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దమ్మ ఆలయం నిర్మాణానికి విరాళం

నవ తెలంగాణ - వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని భైరాపూర్ గ్రామంలో పునర్నిర్మాణం చేస్తున్న పెద్దమ్మ దేవాలయం నిర్మాణానికి గ్రామానికి చెందిన మెండె రమేష్ రూ. 30 వేలు , గోరంట్ల జగన్ రూ. 15 వేలు ఆలయ నిర్మాణ కమిటీకి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మల్లేష్ యాదవ్ , వెంకటేష్ యాదవ్ , శ్రీను యాదవ్ , లక్ష్మణ్ యాదవ్ , మల్లేష్ యాదవ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ - తెలకపల్లి

మాల మహానాడు నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ చింత సత్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల భాస్కర్ లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మాలలు రాజకీయంగా ఎదగాలి, మాలలపై జరుగుతున్న అన్యాయాలను మాల మాదిగలను విడదీసే దిశగా కాలం చెల్లిన వర్గీకరణ అంశాన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా రాజకీయాల కొరకు దళితులను వాడుకుంటూ మాలలకు రావాల్సిన వాటాను సక్రమంగా ప్రభుత్వాలు పంచకుండా మాలలను చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాలల హక్కుల కోసం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగే విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు మద్దెల చంటి, తుమ్మ రామకృష్ణ, గాజుల నారాయణ,చరణ్ ,భాస్కర్, రవి పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- బిజినేపల్లి..

మండలంలోని గుడ్ల నర్వ గ్రామంలో మంగళవారం ఉదయం వడ్ల ఈశ్వరయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చని పోయారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచి మల్లికార్జున నాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని చెప్పి 5000 రూపా యల ఆర్థిక సహాయం అందజేశారు. . ఈ కార్యక్రమంలో గొల్ల రాజు, బాల లక్ష్మయ్య, చెట్ల శ్రీశైలం, భీముని సంతోష్ భీముని రాజు, లోకేష్ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలంలోని మంగనూరు గ్రామం కి చెందిన చింతకాయల తిరుపతయ్య అనారోగ్యంతో మృతి చెందిన జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ మార్కెట్ చైర్మన్ గంగన మని కురుమయ్య వారి కుటుంబాన్ని పరా మర్శించిన వారి కుటుంబానికి పదివేల రూపా యల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ జాంగిర్ నాగిరెడ్డి శ్రీశైలం సత్యం కృష్ణయ్య, గ్రామ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

